/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
మంగళవారం
21-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 293
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

కార్తీక మాసం, మంగళవారం, తిథి. నవమి ఉ.03.16 వరకు, నక్షత్రం: శతభిష, సా:08.01 వరకు, వర్జ్యం: ఉ.02.03-03.33 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.41-09.26 వరకు, రాహుకాలం: మ.02.48-04.12 వరకు




2

ఇంఫాల్ గగనతలంలో కలకలం..

## రంగంలోకి రఫేల్

## ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానమైనది




ప్రజలు ఓటు వేసే ముందు ఆలోచించి, ఊర్లలో చర్చించి ఓటు వేయాలి

1400 కోట్లతో నల్గొండను అభివృద్ధి చేశాము

కాంగ్రెస్ వాళ్లు మూడు గంటలు కరెంటు చాలంటున్నారు

నల్గొండ జిల్లా ప్రజలు చైతన్యవంతమైన వారు, ఆలోచించి ఓటు వేసి ప్రభుత్వాన్ని నిర్ణయించాలి

కాంగ్రెస్ వస్తే ధరణి తీసేస్తామంటున్నారు

మళ్లీ వీఆర్వోల పెత్తనం మనకు వద్దు

భూపాల్ రెడ్డిని మరోసారి అధిక మెజార్టీతో గెలిపించాలి

నల్గొండ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

**నల్గొండ, నవంబర్ 20 (మనం ప్రతినిధి) :** ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఓటు ప్రధానమైనదని, ప్రజలు ఓటును సద్వినియోగం చేసుకున్నప్పుడే వారి తల రాతలు భవిష్యత్తు మారుతాయి అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్ణయించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఓటు అనేది రాబోయే ఐదు సంవత్సరాలలో మీ అందరి భవిష్యత్తును నల్లగొండ భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. గ్రామాలలో చర్చ పెట్టాలని నల్లగొండ అభ్యర్థుల పార్టీలపై వారి గుణగణాలపై చర్చించాలన్నారు. టిఆర్ఎస్ పార్టీ మీ ..మిగతా 2లో



### మాయమాటలు నమ్మి మోసపోకండి

బీఆర్ఎస్‌ను గెలిపించి అభివృద్ధిని సాగనియ్యండి

మానకొండూర్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్

2

## ఎంఐఎం చేతిలో కారు స్టీరింగ్

తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనంతా అవినీతి, అక్రమాలమయమే

అవినీతి పరులను జైలుకు పంపుతాం

కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**మెట్‌పల్లి, నవంబర్ 20 (మనం న్యూస్):** బిఆర్ఎస్ కారు స్టీరింగ్ ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ చేతిలో ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదేళ్లలో బిఆర్ఎస్ పాలనంతా అవినీతి అక్రమాలమయంగా సాగిందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కుటుంబ పాలనను సాగిస్తున్నాయని, రోజులు మారినా కుటుంబ పార్టీలు గానే ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో అవినీతిపరులను జైలుకు పంపనున్నట్లు పేర్కొన్నారు. ఈ సారి తెలంగాణలో మూడుసార్లు దీపావళి పండుగ జరుగ బోతోందని అమిత్‌షా వ్యాఖ్యానించారు. మొదటి దీపావళి పండుగ జరుపుకున్నామని, ..మిగతా 2లో



### మహిళలపై దురహంకారమా

ఫేక్ అని మహిళలను అవమానిస్తారా?

మహిళలపై నేరాల్లో కాంగ్రెస్ రాజస్థాన్‌ను నంబర్ వన్‌గా నిలిపింది

బహిరంగ ర్యాలీలో ప్రధాని మోదీ

**పాలి (రాజస్థాన్), నవంబర్ 20:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజస్థాన్‌లోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలకు సంబంధించి ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ చేసిన ..మిగతా 2లో



### రాజస్థానీలకు ఏడు గ్యారంటీలు

కాంగ్రెస్ మేనిఫెస్టోలో విడుదల

కాంగ్రెస్ సామాజిక పథకాలతోపాటు ఆర్థిక సాధికారత దిశగా ఏడు గ్యారంటీలు

అసమానతలను తొలగించి రాజస్థాన్‌ను మరింత సంపన్నంగా మారుస్థాయి

కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే

**అనుప్‌గఢ్ (రాజస్థాన్), నవంబర్ 20 :** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా రాజస్థాన్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఏడు ..మిగతా 2లో

## ఓటంటే ఐదేళ్ల భవిత



అండగా ఉన్నదెవరో ఆలోచించండి

ఎట్లుండే గజ్వేల్ ఎట్లయింది?

అబద్దాల మాటలకు మోసపోవద్దు

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

**జగదేవ్‌పూర్/ములుగు, నవంబర్ 20 (మనం న్యూస్):** ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమవుతుంది. ఓటంటే మొక్కుబడి కాదు.. ఓటంటే ఐదేళ్ల భవిష్యత్తు.. ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే అభివృద్ధి చెందుతామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఓటంటే కేవలం మూడొద్దుల మురిపెం కాదు.. ఐదేండ్ల భవిత... అభ్యర్థులను నిశితంగా పరిశీలించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో ..మిగతా 2లో

## దళితులను మోసం చేసిన సీఎం



కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు సముచితస్థానం కల్పిస్తాం

హుజూర్‌నగర్‌లో అంబేద్కర్ భవనం నిర్మిస్తా

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమర్‌రెడ్డి

**హుజూర్‌నగర్, నవంబర్ 20, (మనంన్యూస్):** దళితులను మోసం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దళితులందరూ ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో సోమవారం ..మిగతా 2లో



### దేశంలోనే తెలంగాణ నంబర్ వన్

మంథనికి వెయ్యి కోట్లు ప్రకటించారంటే మంథనిని దత్తత తీసుకున్నట్లే

ప్రజా ఆశీర్వాద సభలో ఎంఎల్‌సి కవిత

వివరాలు.. 2లో



### కమీషనర్ పాపం పండింది

ఏసీబీ ట్రాప్ అడ్డంగా దొరికిన కమీషనర్ రజిత

40వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మునిసిపల్ కమీషనర్

అడుగు తీసి అడుగేస్తే లంచం పేదలు నిర్మించుకుంటున్న గృహ నిర్మాణాల కోసం లంచం ఎటు చూసినా లంచం లంచం జనగామ మునిసిపల్ చరిత్రలోనే మునుపెన్నడు జరగని విధంగా అవినీతికి పాల్పడిన జనగామ మునిసిపల్ కమీషనర్ పాపం పండి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయింది.

4

**జనగామ, నవంబర్ 20(మనం ప్రతినిధి):**



### సోనియమ్మ మాటంటే శిలాశాసనం

ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చినట్లే అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం

నిజాం నిరంకుశ పాలనపై ఎక్కుపెట్టిన ఫిరంగి పరకాల

తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ సార్ పుట్టిన గడ్డ

అలాంటి ఈ గడ్డను ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసే బాధ్యత మాది

మచ్చలేని, అవినీతి మరక లేని నాయకుడు రేవూరి ప్రకాష్ రెడ్డి

దొరల రాజ్యం కావాలా? ఇందిరమ్మ రాజ్యం కావాలా? పరకాల ప్రజలు తేల్చుకోవాలి

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

**వరంగల్, నవంబర్ 20 (మనం న్యూస్):** పరకాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ..మిగతా 2లో

### మంచిమాట

ప్రతి పరిచయం జీవితాంతం
మనతో ఉండకపోవచ్చు
కానీ.. ఒక జ్ఞాపకంగా
మాత్రం జీవితాంతం
మనతోనే ఉంటుంది.. అది
మధుర జ్ఞాపకమైనా చేదు
అనుభవం అయినా..

శుభోదయం



## ప్రజాస్వామ్యంలో
# ఓటు ప్రధానమైనది

(మొదటిపేజీ తరువాయి)

కళ్ళముందే పుట్టిన పార్టీ అని, తెలంగాణ ప్రజాల హక్కుల కోసం 15 సంవత్సరాలు ఉద్యమం,10 సంవత్సరాల పరిపాలన అందించిన పార్టీ అన్నారు. 50 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ చరిత్రలో మంచినీరు, సాగునీరు, కరెంటు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. నల్లగొండ బిడ్డలు హైదరాబాదుకు ఆటోలు నడుపుకుంటూ బ్రతికారన్నారు. గత ఎన్నికల్లో నల్లగొండలో దత్తత తీసుకుంటానని చెప్పానని, ఇక ముందు కూడా నల్లగొండ దత్తత విషయం నా అధీనంలోనే ఉంటుందన్నారు. రెండు సంవత్సరాలు కరోనా సమయమే సరిపోయిందన్నారు. నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పట్టుదలతో నన్ను, పురపాలక శాఖ మంత్రిని కేటీఆర్ ను పట్టుకువచ్చి 1400 కోట్లతో నల్లగొండ అభివృద్ధికి కృషి చేశాడన్నారు. నల్లగొండ అభివృద్ధి జరిగిందని ఉమ్మడి జిల్లాలో మూడు మెడికల్ కాలేజీలు సాధించుకున్నామన్నారు. హైటి హబ్ రావడం వల్ల యువతకు 1500 మందికి ఉద్యోగాలు దొరికే అవకాశం ఉందన్నారు. నాటి నల్లగొండ నేటి నల్లగొండ ఎలా ఉందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. ప్రస్తుతం నల్గొండ అభివృద్ధి చెంది గుర్తుపట్టనంతగా మారిందన్నారు. అందమైన రోడ్లు అందమైన కూడళ్ళు భూపాల్ రెడ్డి పట్టుదలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నల్లగొండ నియోజకవర్గం రెండు దశాబ్దాలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యేగా ఏం చేశారో ఆలోచించాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 200 ఉన్న పెన్షన్ నేడు 2000 ఇస్తున్నామని ఎన్నికల తర్వాత 5000 ఇస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లముల పూర్తయిందని ఉదయ సముద్రం కింద పంటలు పండుతున్నాయన్నారు. కాంగ్రెస్ వస్తే మూడు గంటలే కరెంటుఇస్తారని అంటున్నారన్నారు. 24 గంటలు విద్యుత్ వద్దని కాంగ్రెస్ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు కరెంటు ఇవ్వడం కాంగ్రెస్ వాళ్లకు ఇష్టం లేదని అన్నారు. ధరణి వెబ్సైట్ ను తీసివేస్తామని కాంగ్రెస్ నాయకులను విడ్డూరంగా ఉందన్నార. ధరణిని తీసేస్తే లంచగొండితనం తిరిగిపోతుందని వీఆర్వోల వ్యవస్థ మల్లి రావాల్సి వస్తుందన్నారు. ధరణి తీసేస్తామని అంటున్నారని ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి భూపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారములోకొస్తే వీఆర్వోలు రాజ్యం నడుపు తారని మళ్లీ దోపిడీ కొనసాగుతుందన్నారు. నల్లగొండ నియోజక ప్రజలు ఆలోచించి కారు గుర్తుపై ఓటు వేసి కంచర్ల భూపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నల్గొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండ అభివృద్ధికి కేసీఆర్ సీఎం కేసీఆర్ ఎనలేని సహకారం అందించారన్నారు. నాలుగు మార్లు నల్గొండ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే గెలిచి నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమీ లేదన్నారు. ప్రస్తుతం తాము నల్గొండ అభివృద్ధికి కృషి చేస్తున్న కోమటిరెడ్డి ఏమి చేయలేదని విమర్శలు చేస్తూ తిరుగుతున్నాడని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి ప్రజలు బుద్ధి చెప్పాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్సీ రవీందర్రావు, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి, భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు చాడా కిషన్ రెడ్డి, ఎండీ నిరంజన్ వలి, పాల్వాయి స్రవంతి తదితరుల పాల్గొన్నారు.

# మాయమాటలు నమ్మి మోసపోకండి



తిమ్మాపూర్, నవంబర్ 20 (మనం న్యూస్): ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బీజేపీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, ఆలోచించి ఓటు వేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం మానకొండూరు నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వద సభ జరిగింది. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మూడు సర్వేలు బిఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలువనున్నట్లు తేల్చిచెప్పాయన్నారు. ఎన్నికల అనంతరం తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ధీమా వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి పాలించిన కాంగ్రెస్, బిజెపిలు ప్రజలకు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు, రైతు ఆత్మహత్యలు చూశామని, బీఆర్ఎస్ హయాంలో అందిస్తోన్న సంక్షేమ పాలనతో సమస్యలన్నీ తీరాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఆరు గ్యారెంటీలను అమలుపరుస్తామని ప్రకటిస్తోన్న కాంగ్రెస్, ఆ పార్టీ పాలిస్తోన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని కెసిఆర్ ప్రశ్నించారు. తెలంగాణ కోసమే పుట్టిన బిఆర్ఎస్‌ను ప్రజలు విస్మరించవద్దని విజ్ఞప్తి చేశారు. మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పరిచిన అనంతరం మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఆటో రిక్షా ఓనర్లు ప్రతి సంవత్సరం చెల్లించే వెహికల్ ఫిట్‌నెస్ చార్జీలను రద్దు చేస్తామని తెలిపారు. వ్యవసాయ రంగానికి అనుసంధానంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. మూడోసారి అధికారంలోకి వస్తే మానకొండూరు నియోజకవర్గంలో దళిత బందును 100 శాతం చేస్తామని కెసిఆర్ హామీ ఇచ్చారు. రసమయి బాలకిషన్‌కు ఓటు వేసి మూడో సారి అసెంబ్లీకి పంపించే బాధ్యత నియోజకవర్గ ప్రజలపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్ కుమార్, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర నాయకులు మధుసూదనా చారి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి రామకృష్ణా రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, స్థానిక ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు ఇనుకొండ శైలజ జితేందర్ రెడ్డిలతో పాటు ఎంపిపిలు, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మహిళలపై దురహంకారమా

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యలపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పేదలకు, రైతులకు, మహిళలకు వ్యతిరేకమని, గెహ్లాట్ హయాంలో మహిళలపై నేరాల్లో ఆ రాష్ట్రం నంబర్ వన్‌గా నిలిచిందని ఆరోపించారు. రాజస్థాన్లోని పాలీలో సోమవారం జరిగిన బహిరంగ ర్యాలీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మహిళలపై నేరాల్లో కాంగ్రెస్ రాజస్థాన్ను నంబర్ వన్‌గా నిలిపిందని, పైగా మహిళలు ఇచ్చిన ఫిర్యాదులే ఫేక్ అని సీఎం గెహ్లాట్ అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మహిళలను అవమానించడం కాదా అని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం ఉన్నరాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలు త్వరితగతిన, సమర్థంగా అమలవుతన్నాయని మోదీ పేర్కొన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అదనంగా రూ.6,000 అందిస్తున్నాయని, రాజస్థాన్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇక్కడ కూడా రూ.6 వేలు అదనంగా అందిస్తామన్నారు. ఇక సనాతన ధర్మానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలకు సంబంధించి విపక్షాల కూటమిపైనా ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. అది 'దురహంకార కూటమి' అని అభివర్ణించారు. వారు సనాతన ధర్మాన్ని అవమానించడం ఇది మొదటిసారి కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ తమ ప్రయోజనాల కోసం దళితులను వాడుకుంటోందన్నారు. దళితులు, మహిళలపై కాంగ్రెస్ నేతలు ఎలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారో మీరూ చూస్తున్నారు కదా అక్కడి మహిళలకు గుర్తు చేశారు. మహిళలకు రిజర్వేషన్ కల్పించే 'నారీశక్తి వందన్ చట్టం' ఆమోదించినప్పటి నుంచి మహిళలపై వారి దురహంకారం మరింత ఎక్కువైందన్నారు. ఆ దురహంకార కూటమి నాయకులు మహిళల గురించి చాలా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జనన నియంత్రణపై అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. నితీష్ కుమార్ వ్యాఖ్యలను ఏ ఒక్క కాంగ్రెస్ నేత ఖండించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాజస్థానీలకు ఏడు గ్యారంటీలు

(మొదటిపేజీ తరువాయి)

గ్యారంటీలను ప్రకటించింది. రాజస్థాన్లోని అనుప్‌గఢ్‌లో సోమవారం జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఈ ఏడు హామీలను ప్రకటించారు. కాంగ్రెస్ సామాజిక పథకాలతోపాటు ఆర్థిక సాధికారత దిశగా ఇప్పుడు ప్రకటించిన ఏడు గ్యారంటీలు రాష్ట్రంలో అసమానతలను తొలగించి రాజస్థాన్‌ను మరింత సంపన్నంగా మారుస్తాయని ఖర్గే పేర్కొన్నారు. ఖర్గే ప్రకటించిన గ్యారంటీల్లో ప్రధానంగా గృహ లక్ష్మి యోజన హామీ కింద కుటుంబంలో మహిళా పెద్దకు ఏటా రూ.10వేలు, గౌధన్ పథకం కింద పాడి రైతుల నుంచి కిలోకు రూ.2 చొప్పున చెల్లించి ఆవు పేడ కొనుగోలు, ప్రభుత్వ కాలేజీ విద్యార్థులకు ఉచితంగా ల్యాప్టాప్లు, టాబ్లెట్ల పంపిణీ వంటివి ఉన్నాయి. వీటితో పాటు పేద విద్యార్థులకు ఇంగ్లిషు మీడియం విద్య, రూ.500 కంటే తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్లు, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ హామీలను మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. అంతకుముందు హనుమాన్‌గఢ్‌లో ప్రచార ర్యాలీలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ దేశంలో భారీ మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థలను నిర్మించిన ఇందిరా గాంధీ, జవహర్లాల్ నెహ్రూలను విస్మరించడంపై ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. దేశంలో పెద్ద డ్యామ్ల నుంచి ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీల వరకు అన్నింటినీ కాంగ్రెస్సే నిర్మించిందన్నారు. కాంగ్రెస్ దేశంలో హరిత విప్లవాన్ని తీసుకొస్తే మోదీ ప్రభుత్వం ఈ దేశాన్ని నాశనం చేస్తోందన్నారు.

## ఎంఐఎం చేతిలో కారు స్టీరింగ్..

(మొదటిపేజీ తరువాయి)

రెండవ దీపావళి పండుగ డిసెంబర్ 3న అధికారంలోకి వచ్చాక మూడోసారి దీపావళి జనవరిలో అయోధ్య రామ మందిరం ప్రారంభమయ్యాక జరుపుకోబోతున్నామన్నారు. కెసిఆర్ పాలనలో మిషన్ భగీరథ, మియాపూర్ భూములు, ఔటర్ రింగ్ రోడ్డు, కాళేశ్వరం ప్రాజెక్ట్ అన్నిటిలో అవినీతి జరిగిందని ప్రభుత్వం రాగానే వాటిపై సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మూడు షుగర్ ఫ్యాక్టరీలను ప్రారంభిస్తామని, నిజామాబాదులో 500 పడకల బీడీ కార్మికుల ఆసుపత్రి నిర్మిస్తామని హామీనిచ్చారు. సిద్ధిపేట జిల్లా బైరాన్‌పల్లిలో అమరవీరుల స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేయడంతోపాటు సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బిసిలకు మోసం చేశాయని, బిసి అభ్యర్థిని బిజెపి ముఖ్యమంత్రిని చేయనుందని పునరుద్ఘాటించారు.

# దేశంలోనే తెలంగాణ నంబర్ వన్

రామగిరి, నవంబర్ 20 (మనం న్యూస్) : అన్ని రంగాలను అభివృద్ధి చేసి దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్సి కల్వకుంట్ల కవిత అన్నారు. రామగిరి మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ఎంపి బొర్లకుంట వెంకటేశ్ నేత, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌తో కలిసి ఆమె పాల్గొని ప్రసంగిచారు. 2018లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓట్లేసి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటె ఐదేండ్లు పదవిలో ఉండి ఏ పని చేయనోళ్లకు మళ్లీ ఓట్లు ఎందుకు వేయాల్లో ఆలోచించుకోవాలన్నారు. సమస్యలు చెప్పుకుందామని ఎమ్మెల్యే దగ్గరకు వెళ్తే మా సర్కారు లేదని చెప్పినోళ్లకు మళ్లి ఓట్లు వేసుడెందుకని ఆమె ప్రశ్నించారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓట్లేస్తే కర్నాటక తరహాలో మనలను మోసం చేస్తారన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఈ ప్రాంతానికి ఎమి చేసారో చెప్పాలని బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంథని నియోజకవర్గం ఎంత అభివృద్ధి జరిగిందో మీ కండ్ల ముందే ఉందన్నారు. తొమ్మిదేండ్ల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, ప్రతి గడపకు సంక్షేమఫలాలు అందాయన్నారు. ముఖ్యమంత్రి బహిరంగ సభలో పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపిస్తే వెయ్యి కోట్లు కేటాయిస్తామని ప్రకటించారని, ఏ నియోజకవర్గానికి ప్రకటించని ముఖ్యమంత్రి కెసిఆర్ మంథనికి వెయ్య కోట్లు ప్రకటించారంటే మంథనిని దత్తత తీసుకున్నట్లేనని ఆమె అన్నారు. పుట్ట మధును గెలిపిస్తే ప్రభుత్వ పథకాలతో పాటు సిఎం కెసిఆర్ నియోజకవరం తరహాలోనే మంథని నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. 2014లో పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపిస్తే అనేక సేవలు అందించడంతో పాటు ఈప్రాంతాన్ని అభివృద్ధి చేశారన్నారు. రెండొవ సారి అవకాశం ఇవ్వకపోయినా ఇక్కడే ఉంటూ మీకు సేవలు చేస్తునే ఉన్నాడని, మంచి మనసున్న నాయకుడు మధు అని ఇలాంటి నాయకునికి అవకాశం కల్పిస్తే పది మందికి మేలు జరుగుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికుకల చెమట చుక్కలతోనే ఈ రోజు తెలంగాణలో నిరంతర విద్యుత్‌ని ఇవ్వగలుగుతున్నామన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా సింగరేణి కార్మికులకు లాభాల్లో 37శాతం వాటా ఇస్తున్నామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాలు ఎంతో అభివృద్ధి చెందిన నగరాలను కాదని హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనేనని మంథనిలో కూడా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కు ఓట్లు వేసి బారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని, మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, బీఆర్ఎస్ మండల నాయకులు, కార్య కర్తలు, తదితరులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటంటే ఐదేళ్ల భవిత

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా గజ్వేల్ పట్టణం, ములుగులో నిర్వహించిన రోడ్ షోల్లో మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ఎన్నికలంటే అందరూ వస్తారు. అండగా ఉన్నదెవరో.. అవసరం కోసం వచ్చిందెవరో ఆలోచించండి అన్నారు. చుక్క నీళ్లు లేని గజ్వేల్ నేడు నీటి గళగళలతో మురిపెంగా మారింది. గజ్వేల్‌ను అభివృద్ధి చేసింది కేసీఆర్ కాదా అన్నారు. సాగునీటితోపాటు తాగునీటి కష్టాలు తీరిపోయాయి. ఒకనాడు కూలీపని దొరకని చోట నేడు కూలీలు దొరకక ఇబ్బందులు పడుతున్నాం. నాడు కాన్పుకు పోతే రూ.40 వేలు, రూ.50 వేలు లేనిదే ఆపరేషన్ అయ్యేది కాదు. నేడు ప్రభుత్వాసుపత్రులు బలోపేతం చేసి అత్యాధునిక వైద్యాన్ని అందిస్తూ రూపాయి ఖర్చు లేకుండా డెలివరీ చేస్తూ కేసీఆర్ కిట్ ఇస్తుంది నిజం కాదా అన్నారు. కాంగ్రెసోళ్లొస్తే మళ్లీ ఆసుపత్రులు పందులు, పందికొక్కులకు నివాసాలుగా మారుతాయన్నారు. కేసీఆర్ గజ్వేల్‌కు రాకముందు ఎంతో మంది ఎమ్మెల్యేలున్నారు, ఒక్కరూ నీళ్ల సమస్య పరిష్కరించలే. దొంగరాత్రి కరెంటుతో ఇబ్బందులు పడ్డాం.. పాములు కుట్టి, కరెంటు షాకులతో రైతులు చనిపోయారు. నేడు 24 గంటల విద్యుత్‌తో రెండు పంటలు పండుతున్నాయన్నారు. ఒకనాడు రోడ్లను కనీసం రిపేర్ చేయని పరిస్థితులుండే. నేడు రింగు రోడ్లు, రేడియల్ రోడ్లతో గజ్వేల్ హాలతే మారిపోయిందన్నారు. పాండవుల చెరువు సుందరీకరణ, రామాలయం, శివాలయాల అభివృద్ధి, పత్తి మార్కెట్ నిర్మాణం, కలలుగన్న రైలుకూత తెచ్చిందెవరో ఆలోచించండి. కరోనా సమయంలో అండగా ఉన్నది మేము. పేషెంట్లకు ఇంటికెళ్లి ధైర్యం చెప్పాం. అప్పుడు రాని ఈటల రాజేందర్ ఇప్పుడెందుకొచ్చాడో ఆలోచించండి. కష్టాల్లో ఒక్కనాడు రాని బీజేపోళ్లు ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని వస్తున్నారన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టాలె అన్న బీజేపోన్ని గ్రామ పొలిమేరల్లోకి తరమాలన్నారు. ఎన్నికల సమయంలో ఇప్పుడొచ్చి నాకు చుట్టాలున్నారు, ఇక్కన్నే వ్యాపారం చేశా, రైతులు భూములు లాక్కుంటారా.. అంటూ తప్పుడు మాటలు చెబుతున్నాడని, వారి మాటలకు ఆగం కావద్దన్నారు. అబద్ధాల పునాదుల మీద ఓట్లు దండుకోవాలని వాళ్లు చూస్తుంటే, కళ్ల ముందు కనిపించే అభివృద్ధి చూపించి ధైర్యంగా ఓటడుగుతున్నాం. అండగా ఉండండి.. మూడవసారి ఆశీర్వదించండి అంటూ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

### ఇంఫాల్ గగనతలంలో కలకలం..
## రంగంలోకి రఫెల్

ఇంఫాల్, నవంబర్ 20 : ఇంఫాల్ ఎయిర్పోర్టుపై గుర్తు తెలియని వస్తువు(యూఎఫ్ఓ)ను గాలించేందుకు భారత వాయుసేన రఫెల్ యుద్ధ విమానాలను రంగంలోకి దించింది. హసిమారా నుంచి రెండు రఫెల్ విమానాలను ప్రయోగించింది. కానీ రఫెల్ విమానాలు ఆ అనుమానిత వస్తువును గుర్తించలేకపోయాయి. ఎలాంటి వస్తువు కనిపించకపోవడంతో తిరిగొచ్చాయని అధికారులు తెలిపారు. గగనతలంలో గుర్తుతెలియని వస్తువులు ఆదివారం మణిపూర్ రాజధాని ఇంఫాల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కలకలం సృష్టించాయి. రెండు గుర్తు తెలియని వస్తువులు మధ్యాహ్నం 2.30 నుంచి నాలుగింటి దాకా రన్వే పరిసరాల్లో ఎగురుతూ కనిపించినట్టు అధికారులు తెలిపారు. దాంతో ముందుజాగ్రత్త చర్యగా విమానాశ్రయాన్ని మూసేశారు. అయితే.. ఈ ఘటన జరిగిన వెంటనే ఎయిర్ డిఫెన్స్ రెస్పాన్స్ మెకానిజంను యాక్టివేట్ చేసినట్లు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఈస్టర్న్ కమాండ్ తెలిపింది. ఈ పరిణామాల తర్వాత ఆ వస్తువు కనిపించకుండా పోయిందని తెలిపారు. గుర్తు తెలియని వస్తువులను పసిగట్టడానికి వాయు సేన హాషిమార నుంచి రఫెల్ యుద్ధ విమానాన్ని పంపించింది. అత్యాధునిక సెన్సార్లు కలిగిన ఈ విమానం అత్యంత ఎత్తులో గాలించినప్పటికీ ఎలాంటి వస్తువు కనిపించకపోవడంతో వెనక్కి వచ్చింది. కాసేపటికే మరో రఫెల్ను అధికారులు పంపించారు. అప్పుడు కూడా ఎలాంటి వస్తువు కనిపించకలేదని అధికారులు తెలిపారు. యూఎఫ్వో కారణంగా మూడు గంటల పాటు విమానరాకపోకలకు అంతరాయం కలిగింది.

## సోనియమ్మ మాటంటే శిలాశాసనం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనపై ఎక్కుపెట్టిన ఫిరంగి పరకాల అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ సార్ పుట్టిన గడ్డ అని, అలాంటి ఈ గడ్డను ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసే బాధ్యత మాది అని ఆయన హామీ ఇచ్చారు. మచ్చలేని, అవినీతి మరక లేని నాయకుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అని, కేసీఆర్ మతి తప్పి మాట్లాడుతుండో.. మందేసి మాట్లాడుతుండో తెలియదన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని తప్పుపడుతుండు అని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. దొరల రాజ్యం కావాలా? ఇందిరమ్మ రాజ్యం కావాలా పరకాల ప్రజలు తేల్చుకోవాలన్నారు రేవంత్ రెడ్డి. అంతేకాకుండా.. ఆనాడు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన రాజ్యం ఇందిరమ్మ రాజ్యమని ఆయన గుర్తు చేశారు. ఇల్లు కట్టుకునే ప్రతీ పేదవాడికి రూ.5లక్షలు ఉచితంగా ఇచ్చే రాజ్యం ఇందిరమ్మ రాజ్యమని ఆయన వెల్లడించారు. వేలాది ఎకరాల దొరల భూములను సీలింగ్ యాక్ట్ తీసుకొచ్చి పేదలకు పంచింది ఇందిరమ్మ రాజ్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి ఇందిరమ్మ రాజ్యంలోనే జరిగిందని, ఇందిరమ్మ రాజ్యాన్ని తప్పుపట్టిన కేసీఆర్ ముక్కు నేలకురాసి క్షమాపణ చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సోనియమ్మ మాటంటే శిలాశాసనమని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచినట్లే అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## దళితులను మోసం చేసిన సీఎం కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

హుజూర్‌నగర్ నియోజకవర్గ దళిత ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను మోసం చేస్తూ వారిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారన్నారు. దళితులను ముఖ్యమంత్రి చేస్తామని, 3ఎకరాల భూమిని పంపిణీ చేస్తామని, దళితులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తామని హామీలిచ్చి వాటిని గాలి ఒదిలి రాష్ట్ర మంత్రి వర్గంలో కనీసం మంత్రి పదవి కూడా ఇవ్వలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో దళితులందరూ కాంగ్రెస్‌కు అండగా ఉండాలని కాంగ్రెస్ పార్టీలోకి అధికారంలోకి రాగానే దళితులకు సముచితస్థానం కల్పిస్తామని, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులలో దళితులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫ్యాస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు దళితులందరికి 100శాతం అందేలా చూస్తామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ దళిత సోదరుల కోరిక మేరకు హుజూర్‌నగర్‌లో అంబేద్కర్ భవనాన్ని నిర్మించి వారికి అందజేస్తానన్నారు. ప్రతి దళితుడికి 100గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. కుక్కల నాగరాజు అధ్యక్షతన జరిగిన దళిత ఆత్మీయ కార్యక్రమంలో రాపోలు నర్సయ్య, గల్లా వెంకటేశ్వర్లు, బచ్చలకూరి బాబు, కౌన్సిలర్ కస్తాల శ్రావన్‌కుమార్, ఇట్టిమల్ల బెంజిమెన్, పోతుల జ్ఞానయ్య, మేళ్ళచెర్వు ముక్కంటి, కోలపూడి యోహాన్, కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో మోదీ పర్యటన..

### షెడ్యూల్ ప్రకటించిన గుజ్జుల

హైదరాబాద్, నవంబర్ 20 (మనం న్యూస్): తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ అగ్రనేతలు రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు నిర్మల సీతారామన్, దేవేంద్ర ఫడ్నవిస్‌లు ఇక్కడి బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఒక్కొక్కొ రోజు ప్రచారం చేపట్టనున్నారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి వారి షెడ్యూల్ను ప్రకటించారు. సోమవారం మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో ప్రధాని మోదీతో సహా పార్టీ అగ్ర నేతలు తెలంగాణలో ఉధృతంగా పర్యటిస్తారని తెలిపారు. పర్యటనలో భాగంగా 25, 26, 27 తేదీల్లో ప్రధాని మోదీ మూడు రోజుల పాటు తెలంగాణలో ఉండనున్నట్టు వెల్లడించారు.

నేడు (మంగళవారం నవంబర్ 21) నిర్మల సీతారామన్ జూబ్లీహిల్స్‌లో.. దేవేంద్ర ఫడ్నవిస్ ముషీరాబాద్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా ఈ నెల 24, 26, 28వ తేదీలలో మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఇక 23, 25, 26, 27వ తేదీలలో నాలుగు రోజుల పాటు జేపీ నడ్డా పర్యటన ఉంటుందని చెప్పారు. 23న నడ్డ ముధోల్, సంగారెడ్డి, నిజామాబాద్ అర్బన్‌తో పాటు హైదరాబాద్‌లో రోడ్డు షో నిర్వహిస్తారని, 24, 25, 26వ తేదీలలో యోగి అదిత్యనాథ్ 10 బహిరంగ సభల్లో పాల్గొంటారని, 24, 26వ తేదీలలో రాజ్నాథ్ సింగ్ రెండు రోజుల పాటు 6 సభల్లో పాల్గొంటారని వెల్లడించారు. హిమంత బిస్వ శర్మ ఈ నెల 22 నుంచి 27 వరకు అనేక బహిరంగ సభల్లో పాల్గొననున్నారని తెలిపారు. ఇక పవన్ కళ్యాణ్ 22న వరంగల్ బహిరంగ సభ, 26న అమిత్ షాతో కలిసి జనసేనా అభ్యర్థికి మద్దతుగా హైదరాబాద్ సభలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

## ఎయిరిండియా ఎక్కొద్దు

### ఖలిస్తానీ ఉగ్రవాది గురుపత్వంత్‌కు ఎన్ఐఏ షాక్

న్యూఢిల్లీ, నవంబర్ 20 : టాటా యాజమాన్యంలోని విమానయాన సంస్థ ఎయిరిండియా కార్యకలాపాలను నిలిపివేస్తామని బెదిరింపులకు పాల్పడిన ఖలిస్తానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్కు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) షాకిచ్చింది. అతడిపై పలు సెక్షన్ల కింద అతడిపై కేసు నమోదు చేసినట్లు సోమవారం పేర్కొంది. భారతీయ శిక్షాస్మృతి, కఠినమైన చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం (యూఏపీఏ) కింద కేసు పెట్టినట్టు వెల్లడించింది. సిక్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్జే) చీఫ్ గురుపత్వంత్ సింగ్ పన్నూన్ నవంబర్ 4 న ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశాడు. సిక్కులు ఎవరూ నవంబరు 19న ఎయిరిండియా విమానాల్లో ప్రయాణించవద్దని, ఒకవేళ అలా ఎవరైనా ప్రయాణిస్తే ప్రాణాలు ప్రమాదంలో పడతాయని హెచ్చరించాడు. మొత్తం 37 సెకెన్ల వీడియోలో అదే రోజు నవంబర్ 19న వరల్ కప్ ఫైనల్ మ్యాచ్ జరుగుతుందంటూ బెదిరించడం వివిధ సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లలో కలకలం రేపాయి. దీంతో హై అలర్ట్ జారీ చేసిన ఇండియా, కెనడాతోపాటు ఎయిరిండియా పయనిచంఏ ప్రయాణించే కొన్ని ఇతర దేశాలలో భద్రతా దళాలు దర్యాప్తు ప్రారంభించాయి. 2019లో యాంటీ టెర్రర్ ఏజెన్సీ అతనిపై తొలి కేసు నమోదైంది. అప్పటికీ అతడు ఎన్ఐఏ దృష్టిలో కూడా ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే పంజాబ్ ,చండీగఢ్లోని అమృత్సర్లో ఇల్లు , కొంతభూమిని జప్తు చేసింది. 2021 ఫిబ్రవరిలో ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు పన్నూన్-బెయిలబుల్ అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. గత ఏడాది నవంబర్ 29న అతన్ని 'ప్రకటిత నేరస్థుడిగా' ప్రకటించింది. భారత్-కెనడా సంబంధాలు దెబ్బతిన్నప్పటి నుంచి గురుపత్వంత్ సింగ్ పన్నూన్ పేరు ప్రతిచోటా మారుమోగుతున్న సంగతి తెలిసిందే.

# బిఆర్ఎస్, బీజేపీలకు ఓటేస్తే ఆగమే

- ప్రజలను నమ్మించి మోసం చేసిన బిఆర్ఎస్
- జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి







కొమురవెల్లి, నవంబర్ 20, మనం న్యూస్: బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి రాష్ట్రంలో ఎన్నడూ జరగలేదని, ఏ రంగం కూడా అభివృద్ధి సాధించలేని, పథకాల పేరుతో ప్రజలకు ఆశ చూపి అమలు చేయకుండా నమ్మించి మోసం చేశారని జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గురువన్నపేట, పోసాన్‌పల్లి, తపాస్‌పల్లి, ఐనాపూర్, కిష్టంపేట, గౌరాయపల్లి, మర్రిముచ్చాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. తపాస్‌పల్లి రిజర్వాయర్ నుండి సిద్దిపేటకు నీటిని దొంగతనంగా తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నీరు వెళ్లకుండా అడ్డుకుంటామన్నారు. తన హయాంలో ఈ ప్రాంతానికి 86 వేల ఎకరాలకు గోదావరి నీటిని అందించామని, కాలువల నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఇప్పటి వరకు పూర్తి చేయలేదన్నారు. ఉద్యమకారులను విస్మరించి ఉద్యమద్రోహులను తమవెంట ఉంచుకున్నారని విమర్శించారు. స్థానికేతరుడైన ముత్తిరెడ్డి నియోజకవర్గాన్ని దోచుకున్నాడని విమర్శించారు. అలాంటి వ్యక్తి మాటలు నమ్మి మోసోవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపటిసిలు కొయ్యడ రాజమణి శ్రీనివాస్, లింగంపల్లి కవిత కనకరాజు, నాయకులు మేడికుంట శ్రీనివాస్, వల్లాద్రి అంజిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మహదేవుని శ్రీనివాస్, కొమ్ము నర్సింగ్, రవి, లింగంపల్లి శ్రీనివాస్, సార్ల లింగం, ఎక్కలదేవి శ్రీనివాస్, ప్రవీణ్, బిక్షపతి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన ఖమ్మంపల్లి కాంగ్రెస్ నాయకులు

- మంత్రి హరీష్‌రావు సమక్షంలో పార్టీలో చేరిక



కొండపాక, నవంబర్ 20, మనం న్యూస్: కొండపాక మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం రోజున మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్‌రావు సమక్షంలో మండల పరిధిలోని ఖమ్మంపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై, కేసీఆర్‌ను మూడవాసిరి ముఖ్యమంత్రిగా చేయడానికి తామంతా బిఆర్ఎస్ వైపు నిలబడి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ఎంపిటిసి యాదగిరి, మాజీ సర్పంచ్ దామశంకర్, మండల నాయకులు మంద శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యులు వల్లంగళ్ల రాజేశ్, పెద్దోల్ల శేఖర్, వల్లంగళ్ల కనకయ్య, పెద్దసాయిగారి పరమేశ్వర్, వల్లంగళ్ల అనిల్, వల్లంగళ్ల స్వామిదాస్, వల్లంగళ్ల అనిల్‌కుమార్, తోళ్ల మల్లయ్య, రామసాగరం నర్సింలు, రాగపురం శివ, తోళ్ల కర్ణాకర్, రాజమౌళి, ప్రవీన్, తోళ్ల సంజీవ్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అనంతుల నరేందర్, గొట్టె ఐలయ్య ఉన్నారు.

## అభివృద్ధిని చూసి ఆదరించండి

- ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్



కొండపాక, నవంబర్ 20, మనం న్యూస్: ప్రజలు అభివృద్ధిని చూసి మరోసారి కేసీఆర్‌ను ఆదరించాలని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్ అన్నారు. కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలో స్థానిక సర్పంచ్ కర్రె లక్ష్మి రాజయ్య, ఎంపిటిసి హరిత సంతోష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల భద్రప్పతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటా వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలే కేసీఆర్‌ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపి పార్టీని నమ్ముకుంటే అధోగతి అవుతుందని, మోసపోతే గోసపడుతామన్నారు. రాష్ట్రంలో రైతులు బాగుపడాలంటే కేసీఆర్ మరోసారి అధికారంలోకి రావాలని, రైతులు పండించిన వడ్లను కొనుగోలు చేయని కేంద్ర ప్రభుత్వానికి ఓట్లతో బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బచ్చలి మహిపాల్‌రెడ్డి, కిరణ్‌కుమార్ చారి, గ్రామ కమిటీ అధ్యక్షులు చరణ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, ఇసాల కరుణాకర్, ఈశ్వరప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటేయండి

- కారుకు ఓటు ప్రగతికి బాట
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి



జిన్నారం, నవంబర్ 20, మనం న్యూస్: ప్రజలు బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి, భవిష్యత్ అభివృద్ధి కోసం బిఆర్ఎస్‌కు ఓటేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. సోమవారం జిన్నారం మండల పరిధిలోని జగంపేట, పెద్దమ్మ గూడెం, జిన్నారం, ఊట్ల, సోలక్పల్లి, రాళ్ల కత్వా, శివనగర్, ఇమామ్‌నగర్, మంగంపేట, తుల్లగూడెం గ్రామాల పరిధిలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు డప్పు చప్పుళ్ళ, మంగళహారతులు సాంప్రదాయాలతో ఘన స్వాగతం పలికారు. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్ది కాలంలో తెలంగాణ బతుకు చిత్రాన్ని మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. వ్యవసాయం, నీటి పారుదల, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో తెలంగాణలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. జిన్నారం మండల పరిధిలోని ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలతోపాటు సిఎస్ఆర్ సొంత నిధులతో రహదారులు, ఆలయాలు, పాఠశాలలు, మసీదులు నిర్మించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన అందించామన్నారు. 60 ఏళ్ల పాటు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కావున ప్రజలు ఈసారి ఎన్నికల్లో ఓటు వేసే ముందు పునరాలోచించుకొని కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, పార్టీ అధ్యక్షులు రాజేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న దుబ్బాకకు సీఎం కేసీఆర్

- సభా స్థలిని పరిశీలించిన హరీష్‌రావు



దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 20, మనం న్యూస్: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఆయా అభ్యర్థులకు మద్ధతుగా ప్రచారం నిర్వహిస్తూ బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఓటర్లను తనదైన శైలిలో ఆకట్టుకుంటూ వస్తున్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఆసక్తి కనబరుస్తున్న దుబ్బాక నియోజకవర్గంలోనూ సీఎం కేసీఆర్ ఈనెల 26న సభ నిర్వహించనున్నట్లు మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. ఈ సభ ద్వారా దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా ప్రచారం నిర్వహించి నియోజకవర్గ ఓటర్లను ప్రసన్నం చేసుకొని, మరోసారి దుబ్బాక గడ్డపై బిఆర్ఎస్ జెండాను ఎగురవేసేందుకు వ్యూహం రచించినట్లు సమాచారం. ఈ మేరకు సోమవారం రోజున మంత్రి హరీష్‌రావు దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బాక దుంపలపల్లి మార్గమధ్యంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సభాస్థలాన్ని, హెలీప్యాడ్ స్థలాన్ని మంత్రి హరీష్‌రావు పరిశీలించారు. దుబ్బాకలో సీఎం కేసీఆర్ సాయంత్రం 4 గంటలకు జరిగే సభకు హాజరై ప్రజలను ఉద్ధేశించి మాట్లాడుతారన్నారు. కావున దుబ్బాక నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున ఈనెల 26న దుబ్బాకలో జరిగే సభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దుబ్బాక అంటే కేసీఆర్‌కు ఎంతో అభిమానం, ప్రేమ అన్నారు. ఉప ఎన్నికల్లో సీఎం కేసీఆర్ దుబ్బాకకు వచ్చి ఉంటే భారీ మెజార్టీతో గెలిచే వారిమని, బీజేపి నాయకులు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శన చేస్తున్నారని విమర్శించారు. సొంత పార్టీ నాయకులపైనే బీజేపికి నమ్మకం లేదని, అలాంటి పార్టీ ప్రజలకు ఏ విధంగా సేవ చేస్తుందో చెప్పాలన్నారు. బీజేపి రాష్ట్రంలో అధికారంలోకి రావడం కేవలం ఒక కల మాత్రమే అని, ఇప్పటికే బీజేపిలో ఉన్న విజయశాంతి, వివేక్, చంద్రశేఖర్ వంటి రాష్ట్ర స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు బీజేపిని వీడి వెళ్తున్నారని, అలాంటి పార్టీకి కనీసం డిపాజిట్లు కూడా దక్కవని, ప్రజలకు బిజేపిపై విశ్వాసం లేదన్నారు. కావున ప్రజలు బీజేపి నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి బంగారు తెలంగాణ నిర్మాణానికి కృషి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు.

## వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలకాలి

- కెమెరా గుర్తుకు ఓటేయాలని పల్లెటూరు ప్రసాద్ విజ్ఞప్తి



మిరుదొడ్డి, నవంబర్ 20, మనం న్యూస్: దుబ్బాక నియోజకర్గంతోపాటు రాష్ట్రంలో వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని దుబ్బాక నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పల్లెటూరి ప్రసాద్ అన్నారు. సోమవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం గురించి అవగాహన లేని నాయకులకు రాజకీయ పార్టీలు టికెట్ కేటాయింపులు చేయడం చాలా దారుణమన్నారు. నియోజకవర్గంలో తన తండ్రి చేసిన పనులను ప్రస్తావించడం తప్ప తాను గెలిచిన తర్వాత ఏం చేస్తాననేది స్పష్టంగా చెప్పలేకపోతున్నాడని కాంగ్రెస్ అభ్యర్థిపై ఆరోపించారు. నియోజకవర్గంపై పూర్తిగా అవగాహన కలిగి ఉన్న నాయకులనే ఎన్నుకోవాలని ఆయన సూచించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కెమెరా గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

## దుబ్బాకపై ఎగిరేది కాషాయ జెండాయే

- కేసీఆర్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి
- దుబ్బాక ఎమ్మెల్యే, బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు





దౌల్తాబాద్, నవంబర్ 20, మనం న్యూస్: దుబ్బాక గడ్డపై బీజేపి జెండా ఎగురడం ఖాయమని దుబ్బాక ఎమ్మెల్యే, బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని చెట్లనర్సంపల్లి, మాచిన్‌పల్లి, అప్పాయపల్లి, శేరిల్ల గ్రామాల్లో ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క దళిత ఎమ్మెల్యేకు కూడా ంత్రి పదవి ఇవ్వలేదని, అలాంటి సీఎం కేసీఆర్‌కు ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా సీఎం కేసీఆర్ మద్యం షాపులకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. దళితబంధు పేరుతో దళితులను, బిసి బంధు పేరుతో బిసిలను మోసం చేశారన్నారు. రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ నిరుపేదలకు ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచ్‌లకు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి రెండుసార్లు ఎంపిగా గెలిచి దుబ్బాక నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో తెలియజేయాలన్నారు. గ్రామాల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో గ్రామాల్లో నూతన ఒరవడి నెలకొందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. తాను గెలిచిన మూడేళ్లలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేసి తిరిగి మీ ముందుకు రావడం జరిగిందని, తనను ఆశీర్వదించి గెలిపించినట్లయితే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ దుబ్బాక నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. రేషన్ కార్డులు ఇవ్వని కేసీఆర్ సన్నబియ్యం ఇస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిషన్, ఉపాధ్యక్షులు గడ్డమీద స్వామి, కుమ్మరి నర్సింలు, భూపాల్‌రెడ్డి, రామస్వామి గౌడ్, ప్రభాకర్‌తోపాటు బీజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు దౌల్తాబాద్‌లో యువజన గర్జన సభ

- హాజరు కానున్న మంత్రి కేటీఆర్



దౌల్తాబాద్, నవంబర్ 20, మనం న్యూస్: దుబ్బాక గడ్డ మీద బిఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీమొద్దీన్ అన్నారు. నేడు దౌల్తాబాద్‌లో దుబ్బాక ని యోజకవర్గ యువగర్జన సభకు మంత్రి కేటీఆర్ హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈమేరకు సోమవారం ఆయన స్థలాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామగ్రామాన బిఆర్ ఎస్ పార్టీకి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఈనెల 21వ తేదీన మధ్యాహ్నం 1 గంటకు దౌల్తాబాద్‌లో జరిగే రోడ్ షో కార్యక్రమంలో దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి, ఎంపి ప్రభాకర్‌రెడ్డితో కలి సి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె. తారకరామారావు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై యువకులు బైక్ ర్యాలీ ద్వారా కార్యక్ర మానికి తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ కలీలుద్దీన్, నర్ర రాజేందర్, స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పబ్బా అశోక్, నాగరాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు పొందిన ప్రజలపై దౌర్జన్యమా

- భూ బాధితులకు అండగా నేనున్నా
- అక్బర్ అనుచరులను హెచ్చరించిన నీలం మధు ముదిరాజ్







పటాన్‌చెరు, నవంబర్ 20, మనం న్యూస్: పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ గుట్టమీద గల సర్వే నెంబర్ 496లో 2007లో పట్టాలు పొంది ఇళ్లు కట్టుకున్న ప్రజల మీద దౌర్జన్యంగా దాడి చేసి అన్యాయంగా వారి ఇళ్లను అక్బర్, అతని అనుచరులు కూల్చివేయడం ఎంత వరకు సమంజసమని నీలం మధు ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం భూములు తమకు పట్టా చేశాయని, ఎన్నో ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని చెప్పినా వినకుండా ఇళ్లను కూల్చేయడం దౌర్జన్యమన్నారు. వారిని బెదిరించి భయభ్రాంతులకు గురి చేశారని వారు వాపోయారు. తమకు ఇళ్లు లేకుండా చేశారని, తామెక్కడ ఉండాలని కుటుంబ సభ్యులతో పూర్తిగా రోడ్డున పడ్డామని బాధితులు విలపిస్తున్నార న్నారు. వారందరికీ అండగా ఉంటానని, వారికి ఎలాంటి ఆపద రాకుండా ప్రతి ఒక్కరికి పక్కా ఇళ్లు కట్టించి రెగ్యులరైజ్ చేయిస్తానని నీలం మధు ముదిరాజ్ వారికి ధైర్యం చెప్పారు. తమను కడుపులో పెట్టుకొని కాపాడు కుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భం గా వారు నీలం మధు ముదిరా జ్‌కు రుణపడిఉంటామ న్నారు. అమా యకు లైన ప్ర జలపై దౌర్జ న్యం చేసిన వారిపై తగిన చర్యలు తీసుకునే వరకు పోరాడుతామన్నారు.

# కమీషనర్ పాపం పండింది



- ఏసీబీ ట్రాప్ అడ్డంగా దొరికిన కమీషనర్ రజిత
- 40 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మునిసిపల్ కమీషనర్



జనగామ, నవంబర్ 20, (మనం ప్రతినిధి): అడుగు తీసి అడుగేస్తే లంచం పేదలు నిర్మించుకుంటున్న గహ నిర్మాణాల కోసం లంచం ఎటు చూసినా లంచం లంచం జనగామ మునిసిపల్ చరిత్రలోనే మునుపెన్నడు జరగని విదంగా అవినీతికి పాల్పడిన జనగామ మునిసిపల్ కమీషనర్ పాపం పండి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయింది. నిర్మాణానికి సంబందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని అనే మాదిరిగా ఉంది. మునిసిపల్ పరిదిలోది కాబట్టి మునిపల్ కమీషనర్ కనుసన్నుల్లోనే జరగాలి కాని అది మించి జరిగితే అంతే సంగతులు మునిసిపల్ అధికారులు వీరంగం చేస్తారు. ఘటనకు సంబందించి ఏసీబీ అధికారులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం, బండ్లగూడ గ్రామానికి చెందిన చిట్టిపల్లి రాజు 2023 సంవత్సరంలో జనగామ జిల్లా కేంద్రంలో కమ ర్షియల్ నిర్మాణం చేపట్టేందుకు అన్ని పరిమీషన్లు తీసుకుని ని



ర్మాణం చేస్తున్న క్రమంలో మునిసపల్ చట్టం ప్రకారం మునిసిపల్ కు సంబందించి పది శాతం మార్టగేజ్ చేయాల్సి ఉంటుంది అదే విదంగా రాజు మునిపల్ చట్టం ప్రకారం 10 శాతం మునిసిపల్ కు మార్టగేజ్ చేసి నిర్మాణం పూర్తి చేసుకున్నాడు. నిర్మాణం పూర్తి అయ్యాక రిటర్న్ మార్టగేజ్ కోసం మునిపల్ కమీషనర్ ను ఆశ్రయించగా అవినీతికి పాల్పడి డబ్బులు డిమాండ్ చేసింది. దీంతో సరే అనే ఎంతో కొంత పట్టుకు వెలితే సరిపోదని 50 వేల రూపాయలు డిమాండ్ చేయగా 50 వేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో భాదితుడు రాజు వద్ద డబ్బులు ఇబ్బందిగా ఉండంతో ఎలాగైనా రిటర్న్ మార్గేజ్ కాదేమోనని ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో సోమవారం రాజు మునిపల్





కమీషనర్ రజితను కలువగా 2 గంటలపాటు సమయం పడుతుందని చెప్పి కాంట్రాక్టర్లతో మాట్లాడుకుంటూ సమయం వధా చేస్తుందని మరో సారి మేడం వద్దకు వెల్లగా సీరయస్ గా చేస్తానుగా కూర్చో అంటూ దమాయించడంతో ఏమీ చేయలేక ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ఏసీబీ అధికారులు జనగామ మునిసిపల్ కార్యాలయానికి చేరుకుని రాజును కలిశారు. దీంతో రాజు వద్ద ఉన్న డబ్బులను లంచంగా ఇచ్చేందుకు రజిత వద్దకు వెల్లగా డ్రవైర్ నవీన్ కు ఇవ్వండని తెలపడంతో బాదితుడు రాజు డ్రైవర్ నవీన్ కు 40 వేలను ముట్టజెప్పారు. మునిపల్ కమీషనర్ రజిత కారులో ఉంచారు. దీంతో రాజు వద్ద తీసుకున్న డబ్బులు ఎక్కడ ఉన్నాయని అడగగా తెలవది అంటూ సమాదానం దాటవేసే ప్రయత్నం చేశారు. ఏసీబీ అధికారులు డబ్బులు తీయాలని డ్రైవర్ ను దబాయించడంతో కారులో దాచుకున్న డబ్బులు తీసి అధికారులకు ఇచ్చాడు. దీంతో రజిత లంచానికి పాల్పడిందని నిర్ధారణ చేసుకొని కేసు నమోదు చేశారు. మున్సిపల్ కమిషనర్ రజిత ను ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకొని పూర్తి విచారణ చేపడుతున్నారు

## సొంత గూటికి చేరిన ధర్మసాగర్ మాజీ ఉప సర్పంచ్ రావుల వెంకటరెడ్డి



ధర్మసాగర్, నవంబర్ 20, (మనం న్యూస్): ధర్మసాగర్ మండల కేంద్రనికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మాచర్ల రవీందర్ రావు, రావుల అజిత్ రెడ్డి, కొంతం రాములు తోపాటు వైఎస్సార్ టిపి నుండి టేకుమట్ల విష్ణురావు, అనీల్ రెడ్డి నాయకత్వంలో 40 మంది నాయకులు సోమవారం స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి సింగపురం ఇందిర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావుల వెంకటరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాదరణ కోల్పోయిందని నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడి వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరా ఆవాస్ యోజన, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ గహకల్ప పేరు ఆనాడే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వైఎస్ఆర్ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు కాబట్టి బిఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఇందిర చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## దయాకర్ రావు గెలుపునకు యువకుల జోరుగా ప్రచారం



పాలకుర్తి, నవంబర్ 20, (మనం న్యూస్): మండల కేంద్రంలోని 52వ బూత్ లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం ప్రచారం జోరుగా నిర్వహిస్తున్న 52వ బూత్ కన్వీనర్ వీరమనేని హనుమంతరావు, తో యువకులు. సోమవారం మండల కేంద్రంలో యువకులు భారీ ఎత్తున తరలివచ్చి ప్రచారం నిర్వహిస్తు ఎర్రబెల్లి దయన్న చేసిన అభివద్ధి పనులు సంక్షేమ పథకాలు గూర్చి ప్రజలకు వివరిస్తూ కార్ గుర్తుకు ఓటు వేసి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని యువకులు ప్రజలు కోరారు. ఈ ప్రచారంలో యువజన నాయకులు గజ్జి సంతోష్ కుమార్, ముద్దరబోయిన సంతోష్ కుమార్, జీడి హరీష్, సలేంద్ర రామన్న, జీడి శివ సుమంత్, విప్లవ రెడ్డి, జంపాలకష్ణ, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ప్రచారం చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి, నవంబర్ 20, (మనం న్యూస్): వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలంలో మంత్రి ఎర్రబెలిల దయాకర్ రావు, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బంధన్‌పల్లి, కొత్తూరు, పెరికేడ్, కొండాపురం, ఊకల్, గట్టికల్, జగన్నాధపల్లి, సన్నూర్, వెంకటేశ్వరపల్లి, శివరామాపురం, మైలారంలి గ్రామలలో ప్రచారం కొనసాగించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఇంటి ఇంటికి తిరుగుతూ కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపియాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు బతుకమ్మ, బోనాలు, కోలాటాలు, డప్పు చప్పులతో స్వాగతం పలికారు.





## ప్రజా సమస్యల సాధనే నా ధ్యేయం

- కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంటు
- బీజేపీ వస్తె మోటర్లకు మీటర్లు
- 24 గంటల కరెంటు ఇచ్చే బిఅర్ఎస్ పార్టీ కావాలా ?
- అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెడుతున్న బీజేపీ కాంగ్రెస్ పార్టీలు కావాలా ?



హసన్‌పర్తి, నవంబర్ 20, (మనం న్యూస్): ఎన్నికల ప్రచారంలో భాగంగా హసన్‌పర్తి మండలం సీత నాగారం, నాగారం, సుదనపల్లి, పెంబర్తి, గంటురుపల్లి,సీతం పేట, అనంత సాగర్, జయగిరి, మడిపల్లి గ్రామాల్లో బిఅర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్‌కి స్థానిక నాయకులు కార్యకర్తలు డప్పు చప్పుళ్లతో, కోలాటాలతో, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. అరూరి రమేష్ మాట్లాడుతూ రైతులకు 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దామా ? లేక 24 గంటల కరెంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుదామో రైతులు ఆలోచించాలని కోరారు. వారెంటు లేని కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి అనేక రకాల సంక్షేమ పథకాలను వర్ధన్నపేట నియోజకవర్గంలో పార్టీలకతీతంగా అందించినట్లు వివరించారు. ఎన్నికల తర్వాత తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, కేసీఆర్ బీమా, 400 కే గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు గహలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధును అర్హులైన వారికి దశల వారీగా అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 30 న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బందు కో ఆర్డినేటర్ లలితా యాదవ్, ఎంపిపి సునీత - రాజు, జెడ్పీటీసీ సునీత - ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు రజిని కుమార్, పాక్స్ చైర్మన్ రమేష్, వైస్ ఎంపిపి రత్నాక టర్ రెడ్డి, రైతు బందు మండల కో ఆర్డినేటర్ విజయ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ప్రజల మద్దతు పెరుగుతోంది



పాలకుర్తి, నవంబర్ 20, (మనం న్యూస్): రోజు రోజుకూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ప్రజల మద్దతు పెరుగుతున్నది. మండలంలోని బొమ్మెర గ్రామపంచాయతీ పెద్ద తండాకు చెందిన మహిళలు సోమవారం దయాకర్ రావును కలిసి వచ్చే ఎన్నికల్లో దయాకర్ రావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ ప్రజలు తమకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని చెప్పారు. నేను మీ కుటుంబ సభ్యుడిని, మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకునే వాడినని మీకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని చెప్పారు. మీ అమూల్యమైన ఓటు వేసి ఈ వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన తల్లి రుణం తీర్చడానికి యశస్విని రెడ్డిని గెలిపించాలి



పాలకుర్తి/దేవరుప్పుల, నవంబర్ 20, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి గెలుపు కోసం దేవరుప్పుల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కష్ణ మూర్తిగౌడ్ అధ్వర్యంలో సోమవారం 'గడప గడపకు కాంగ్రెస్' పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తత ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి యశస్విని రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందాలని మండల కేంద్రంలో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించమని. ప్రచారంలో భాగంగానే లాండ్రీ షాపుకు వెళ్లి బట్టలను ఇస్త్రీ చేసి ఓటు అడుగుతున్న పెద్ది కష్ణ మూర్తి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మనకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలని. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ మాటిస్తే ఖచ్చితంగా అమలు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వస్తేనే మన పిల్లలకు బంగారు భవిష్యత్ ఉంటుందని ఇంటింటికీ తిరిగి ప్రజలకు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

- బిఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజు



మధిర, నవంబర్ 20, (మనం న్యూస్): మధిర పట్టణంలో మంగళవారం జరగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు ,జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు కోరారు. సోమవారం సభ వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు భారీ శ్రేణులు బిఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావాలన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మధిరతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 100 స్థానాల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించి మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారన్నారు. ముఖ్యమంత్రి అమలు చేసిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే అగ్రగామిగా నిలిచాయన్నారు. రైతు బంధు, రైతు బీమా, రైతులకు 24 గంటలు విద్యుత్తు, దళిత బంధు, తదితర పథకాలు అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా ఉపాధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరరావు, మొండితోక జయకర్, బిఆర్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిత్తారి నాగేశ్వరావు, రంగి శెట్టి కోటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు కనుమూరి వెంకటేశ్వరరావు, చావా వేణు, అరిగే శ్రీనివాసరావు ,యన్నం శెట్టి అప్పారావు, కరివేద సుధాకర్, శీలం వెంకటరెడ్డి, కటికల సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



ఆత్మకూరు, నవంబర్ 20, (మనం న్యూస్): పరకాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివద్ధికి ఆకర్షితులై ఆత్మకూరు మండలం చౌల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి చల్లా ధర్మారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అదరసాని రంజిత్, పోలెంక హేమంత్, ఆదరసాని మోహన్ రావు, అల్లం గోపి, అల్లం నవీన్, నకినపెల్లి ప్రశాంత్, శ్రీకాంత్, బోళ్ళ రాజేష్, కోరే భరత్, కొక్కరకొండ అఖిల్, కుక్కముడి ఉమేష్, శాంసన్, బీరతి మహేష్, మోరే సుశాంత్, రజినీకాంత్, మామిడాల రాజు, బోళ్ళ రాకేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తుంది

- డాక్టర్ పెరుమాండ్ల రామకష్ణ



హనుమకొండ, నవంబర్ 20, (మనం న్యూస్): హనుమకొండ జిల్లా (నవంబర్ 20): వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరుపున, పరకాలలో ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి తరుపున పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రచారం అనంతరం డాక్టర్ పెరుమాండ్ల రామకష్ణ మాట్లాడుతూ తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పేదలను సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటుందని అన్నారు. కెసిఆర్ నిలువునా ముక్యంగా దళితులను మోసం చేసాడు. దళిత ముఖ్యమంత్రి మూడు ఎకరాల భూమి దళిత బంధు ఎస్సి కార్పొరేషన్ నిధులు సబ్ ప్లాన్ డబ్బులు మల్లించటం, అదేవిధంగా ఎస్టీ బీసీ మైనారిటీ లను అన్ని విధాలుగా మోసం చేసారు తెలంగాణ వల్ల కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందాన్నారు. 119 నియోజకవర్గలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మెజారిటీ స్థానాలు సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని అన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఉషా దయాకర్ రావు



దేవరుప్పుల, నవంబర్ 20, (మనం న్యూస్): జనగామ జిల్లా: దేవరుప్పుల మండలం దర్మాపురం, లక్ష్మణ్ తండాలో అనారోగ్యంతో మరణించిన చిలువేరు శ్రవణ్ కుమార్, జాటోత్ సూర్యల కుటుంబాలను రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు సోమవారం పరామర్శించారు.

# కాంగ్రెస్ మాటలు నమ్మవద్దు..!

- హస్తం మెనిఫెస్టో జిమ్మిక్కే
- 24 గంటల కరెంటు కావాలంటే కేసీఆరే రావాలి
- బీఆర్ఎస్ సంక్షేమానికి అందరు పట్టం కట్టాలి
- తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి
- తాండూరు మండలంలో ప్రజా ఆశీర్వాదయాత్ర





వికారాబాద్, ఆగస్టు 20, మనం ప్రతినిధి : తాండూరు రూరల్, కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా చేసే పార్టీ అని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు మండలం అంతారం, నారాయణపూర్, వీర్ శెట్టిపల్లి, బిజ్వార్, బొంకూర్ తదితర గ్రామాల్లో



బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాదయాత్ర చేపట్టారు. ఆయా గ్రామాల్లో కొనసాగిన యాత్రలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామాల ప్రజలతో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కారులో సీఎం కేసీఆర్ సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేశారని అన్నారు. బీఆర్ఎస్ సర్కారు సహకారంతో తాండూరులో 30 ఏండ్లుగా చేయలేని అభివృద్ధిని చేయడం జరిగిందన్నారు. రూ.1670 కోట్లతో అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే తాండూరు నలువైలా నాలుగు లైన్ల రహదారులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ నేతలను నమ్మరాదన్నారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో దరిద్రంగా మారిందన్నారు. అక్కడ ఐదు గ్యారెంటీలు అమలుకాలేక పోతున్నాయన్నారు. హస్తం పార్టీ మెనిఫెస్టో అధికారంలోకి రావాలని చేస్తున్న జిమ్మిక్కే అని విమర్శించారు. రైతులు, ప్రజలు కాంగ్రెస్ హామిలకు మోసపోయారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని నమ్మితో దగా పడడం ఖాయమన్నారు. ఇప్పటికే 57 మంది ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు జరిగాయన్నారు. వాళ్లకు అధికారం ఇస్తే తెలంగాణలో 24 గంటల విద్యుత్ ఉండదన్నారు. రైతులకు ఇబ్బందులు తప్పవన్నారు. కాళేశ్వరం నీళ్లు రావాలన్నా, రైతులకు 24 గంటల విద్యుత్ అందాలన్నా మరోసారి సీఎం కేసీఆర్ అధికారంలోకి రావాలన్నారు. తాండూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతున్నారు.యాత్రలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి డమ్మి ఈవీఎంలను ప్రదర్శిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తం రావు, తాండూరు జెడ్పీటీసీ గౌడి మంజుల, వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రామ్ రెడ్డి. మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పటేల్, ఉమాశంకర్, రైతు సమితి కోఆర్డినేటర్ రాంలింగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, అంతారం సర్పంచ్ రాములు ఉప సర్పంచ్ జీవరత్నం డీలర్ ప్రకాష్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమర్థుడైన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని గెలిపించండి

- రూ.1670 కోట్లతో అభివృద్ధి చేశాడు మరింత చేస్తాడు
- జెడ్పీటీసీ ప్రమోదిని



వికారాబాద్, ఆగస్టు 20, మనం ప్రతినిధి : సమర్థుడైన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని మరోసారి గెలిపించండి అని జెడ్పీటీసీ ప్రమోదిని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె సోమవారం రోజు బషీరాబాద్ మండలం బాబు నాయక్ తండా, తౌర్య నాయక్ తండా, పర్వత పల్లి గ్రామాల్లో ఆమె పర్యటించారు. పర్వత పల్లి గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఇంటి ఇంటికి తిరిగి బీ అర్ ఎస్ పథకాలను ఆమె వివరించారు. రూ.1670 కోట్లతో అభివృద్ధి చేశాడు మరింత చేస్తాడు అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే మోస మోసపోతామని అభివృద్ధిలో పదేండ్లు వెనక్కు వెళ్తామని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

## మీ ఆశీర్వాదమే రోహిత్ రెడ్డి గెలుపునకు పునాది

- మన ప్రాంత బిడ్డను గెలిపించుకుందాం..
- మాయ మాటలు నమ్మి ప్రజలు ఆగం కావొద్దు..
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి ఆర్తి రెడ్డి
- పట్టణంలో జోరుగా ప్రచారం



వికారాబాద్, ఆగస్టు 20, మనం ప్రతినిధి : మీ ఆశీర్వాదంతోనే తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి ఆర్తి రెడ్డి కోరారు. సోమవారం తాండూరు పట్టణంలోని 6వ వార్డులో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తరుపున సతీమణి ఆర్తి రెడ్డి చేసిన ప్రచాన్ని వార్డు ప్రజలు ఆదరించారు. వార్డులో ఆర్తీ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ముసలి తాతలను, ముసలవ్వలతో పాటు ఇంటిల్లి పాదిని పలకరించి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ కరపత్రాలను పంచి కారు గుర్తును గుర్తించుకోవాలన్నారు. పెద్దలు ఆశీర్వాదంతో, యువకులు అభిమానంతో ఓటేసి ఎన్నికల్లో రోహిత్ రెడ్డికి భారీ మెజార్టీ అందించాలన్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మి దగా పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు సంగీత ఠాకూర్, కౌన్సిలర్ విజయదేవి, బీఆర్ఎస్ మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాలల మండల కేంద్రంలోని భారీ మెజార్టీతో గెలిపిస్తానని...

- ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ప్రచారం



యాలాల్, నవంబర్ 20, మనం న్యూస్: శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని యాలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ కలిసి పెద్ద ఎత్తున ఇంటింటికి ప్రచారం సంగం కుర్తి గ్రామంలో నిర్వహించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు మరియు రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధిని మరియు టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ను వివరిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే పింఛన్ ను పెంచడం జరుగుతుంది, భూమిలేని నిరుపేదలకు కెసిఆర్ బీమా ఇవ్వడం జరుగుతుంది. అర్హులు అయిన మహిళలకు నెలకు 3000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. రైతుబంధు 16,000 రూపాయలకు పెంచడం జరుగుతుంది. గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకు ఇవ్వడం జరుగుతుంది. ఇలా చాలా పథకాలు అమలు చేస్తారు బిఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వివరిస్తూ ప్రజలను రోహిత్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్ సర్పంచ్ శ్రీలత అనంతయ్య కిష్టాపూర్ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ లాలూ ముదిరాజ్ గ్రామ ఉపసర్పంచ్ భారీ ఎత్తున గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అభివృద్ధి చేసిన నాయకుని వెంటే మేమంతా

- గడపగడపకు ఎన్నికల ప్రచారం



కోటపల్లి, నవంబర్ 20, (మనం న్యూస్): అభివృద్ధి చేసిన తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డినే మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని కోటపల్లి మండలంతో పాటు ఇందొల్, ఓగులాపూర్, అన్నాసాగర్, బుగ్గపురం, లింగంపల్లి నాయకులు అన్నారు. సోమవారం కోట్ పల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గతంలో ఎన్నడు లేని విధంగా తాండూరు నియోజకవర్గం తో పాటు అన్ని గ్రామాలు అభివృద్ధి చెందినాయని మరింత అభివృద్ధి చెందేందుకు మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటే గ్రామం రూపురేఖలు మారుస్తాడని ఇప్పటికే ఎన్నడు లేని విధంగా గ్రామం అభివృద్ధి జరిగిందని గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.- ఆనంద్ అన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం... మీతో నేను అనే కార్యక్రమంతో ప్రజల మధ్యనే ఉంటూ సమస్యలను తెలుసుకొని తీరుస్తూ ప్రజల మధ్య ఉన్న నాయకుడు డాక్టర్ మెతుకు ఆనంద్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని కోటపల్లి మండల పార్టీ అధ్యక్షులు అనిల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని జిన్నారం, రామాపూర్ గ్రామాలలో స్థానిక నాయకులు మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ తలారి రాజు, బలవంత్, జిన్నారం ఎంపీటీసీ బందయ్య లతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. టిఆర్ఎస్ పార్టీ అమలుపరుస్తున్న పథకాలపై గడపగడపకు తిరుగుతూ అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మోతుకు ఆనందును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అర్హులైన మహిళలకు 3000 భృతి, ఆసరా పింఛన్లు పెంపు, రైతుబంధు పెంపు, గ్యాస్ సిలిండర్ తగ్గింపు వంటి అద్భుతమైన పథకాలను మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందన్నారు. ఎన్నికల వస్తేనే కనిపించే నాయకులు గ్రామాల్లోకి వచ్చి కల్లబల్లి మాటలు చెప్పే మాటలను ఎవరు నమ్మవద్దని, ప్రతిరోజు ప్రజల మధ్యనే ఉండే నాయకున్ని గెలిపించుకుంటే మన సమస్యలు అన్నారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో వికారాబాద్ గడ్డపై టిఆర్ఎస్ జండా ఎగరవేసేందుకు అందరు నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



కోటపల్లి నవంబర్ 20, (మనం న్యూస్) : కోటపల్లి మండల్ కేంద్రంతో పాటు ఆయా గ్రామాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని అవినీతి పాలన అంతం కోసం కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత పాలకుల మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారెంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు, 500 గ్యాస్ సిలిండర్, 15వేల రూపాయలు రైతులకు, 10,000 వ్యవసాయ కూలీలకు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లను ఇల్లు లేని వారికి ప్రభుత్వ స్థలం, ఐదు లక్షల రూపాయలు ఇప్పిస్తామని, గడపడం గడపకు తిరుగుతూ వివరించారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు..

# పార్టీలకు పాతర... జంపింగ్‌ల జాతర...!!

- జంపింగ్ లీడర్ల తీరుపై జనం ఉమ్మేస్తున్న
- స్వలాభం కోసం పార్టీలు
- మారుతూ విలువలు కోల్పోతున్న నాయకుల
- పూటకో పార్టీ మారుతూ.. తెగ హల్ చల్ చేస్తున్న కొందరు లీడర్లు
- జంపింగ్ లీడర్లతో ఓటు బ్యాంకు పెరుగుతుందనీ భావిస్తున్న ఆయా పార్టీలు
- పార్టీలు మారే లీడర్లు చెబితే మేమెల్ల ఒట్టేస్తం. ఫుల్ క్లారిటీతో ఉన్న జనం


పెద్దేముల్, నవంబర్ 20, (మనం న్యూస్): నమ్మిన సిద్ధాంతాలు రాజకీయ విలువలు ఆత్మాభిమానంతో కూడుకున్న దృకల్పితానీ రాజకీయ నాయకులు వదిలేస్తున్న. స్వలాభం, అధికారం డబ్బే పరమావధిగా పార్టీలో మారుతు తమ వ్యక్తిగత విలువలనుదిగజార్చుకుంటున్నారు. రోజుకో పార్టీ మారుస్తూనారు ఎవరు ఏ పార్టీలో ఉంటారో తెలియడం లేదు ఉదయం చూస్తే ఒక కండువా సాయంత్రం చూస్తే మరో కండువాలు మారుస్తున్నారు లీడర్లు మారినంత మాత్రాన ఓటర్లు మారు తారని నమ్మకం లేదు ఓటర్లు మాత్రం ఎవరికి ఓటేయాలో ఫుల్ క్లారిటీతో ఉన్నారు ఈ నెల రోజుల్లో పెద్దేముల్ మండలంలో వందల సంఖ్యలలో పార్టీలు మారారు. రాజకీయాల్లో ఉన్నామంటే అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీలు ఏనాడు ఆలోచన చేయని నాయకులు ఎన్నికల నేపథ్యంలో వ్యక్తిగత లబ్ధికే పెద్ద పీఠం వేస్తూ పార్టీలు ఫిరయిస్తున్నారు. వారి స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలో చేరుతున్నారు కొందరైతే ఉదయం ఒక పార్టీలో మధ్యాహ్నము ఇంకో పార్టీలో రాత్రి మరో పార్టీలో తిరుగుతు హల్చల్ చేస్తున్నారు మండల కేంద్రంలో అలాగే గ్రామాలలో చెప్పిన వారికే ఓటు వెయ్యాలనే పరిస్థితులు కనిపించడంలేదు కానీ నాయకులను తమ పార్టీలో చేర్చుకుంటే గ్రామాలలో ఒక చర్చ ప్రారంభమవుతుందన్న ఆలోచనతో పలు పార్టీ నాయకులు ఇలా కాప్పదుంకులు వేస్తున్నారు నాయకులకు ప్యాకేజీలు సమర్పించుకుంటున్నారు డబ్బులు పదవులు ఎర వేసుకుంటూ ఆపరేషన్. ఆకర్ష నిర్వహిస్తున్నారు ప్రధాన పార్టీల్లో రోజుకు మందల సంఖ్యలో నాయకులు చేరుతున్నట్లు ఆయా పార్టీల నాయకులు ప్రకటించుకోవడమే గాక కండువాలు తెగ కప్పే ఇస్తున్నారు ప్రాంత అభివృద్ధి గాలికి వదిలేసి వ్యక్తిగత లబ్ధి కోసమే పార్టీలు మారుతున్న నాయకుల తీరును ప్రజలు ఒక కంట కనిపెడుతూనే ఉన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత బలమైన ఆయుధమైన ఓటుతో ఇలాంటి నాయకులకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధమవుతున్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ సభను జయప్రదం చేయండి



కోడంగల్, నవంబర్ 20, మనం న్యూస్: ఈ నెల22న కోడంగల్‌లో నిర్వహించే కేసీఆర్ సభను జయప్రదం చేయాలని సిట్టింగ్ ఎమ్మెల్యే, బిఆర్ ఎస్ అభ్యర్థి పట్నంనరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈసందర్బంగా కోడంగల్ పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు సమావేశంలో కార్యకర్తల తో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని ప్రతితాండ,ప్రతి గ్రామంనుంచి యువతీయువకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు... కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గి పట్టణంలో నిర్వహించే బహిరంగ సభకు అధికసంఖ్యాలో పాల్గొనాలని, మహిళలు బతుకమ్మ, బొడ్డెమ్మలతో జాతర లాంటి వాతావరణంలో బిఆర్ ఎస్ శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ బొంరాస్ పేట్ మండలాధ్యక్షుడు కోట్లయాదగిరి,మండల ఎన్నికల ఇంఛార్జి కరాటే రాజు, మహేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, దేశ్యనాయక్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్‌లో భారీ చేరికలు



కోడంగల్ నవంబర్ 20, మనం న్యూస్: కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం తుంకిమెట్ల గ్రామ యువకులు కాంగ్రెస్ ను వీడి బిఆర్ ఎస్ పార్టీ లో చేరారు. తుంకిమెట్ల ఎంపిటిసి సభ్యులు తిరుపతయ్య, మరియు గూని మల్లేష్ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నంనరేందర్ రెడ్డి యువకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్నం నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం



కోడంగల్, నవంబర్ 20, మనం న్యూస్: ఈనెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ మద్దూర్ మండల ముస్లిం మైనార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మద్దూర్ మండల మైనార్టీ నాయకులు ఎండి. నవాజ్,ఎండీ. చాంద్పాషా,లు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు కట్టుబడి ఉందని వారు అన్నారు. అలాగే మైనార్టీలకు ఈద్గా నిర్మాణలు, తదితర అభివృద్ధి పనులు చేసిన ఘనత ఒక్క తెలంగాణ ప్రభుత్వానికె దక్కిందని అన్నారు. కాబట్టి అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మా మండలానికి అభివృద్ధి చేసిన ఏకైక వ్యక్తి కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి అని వారు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఈనెల 22 న కోస్గిలో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు హాబీబ్, సద్దాం, జబ్బార్, సమీ, ఖాన్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల జీవితాల్లో వెలుగులు నింపింది బిఆర్ఎస్

- మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ సిఎం కేసిఆర్‌తోనే సాధ్యం
- ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా దళిత బంధు తెచ్చిన ఘనత గులాబి పార్టీది



సూర్యాపేట నవంబర్ 20, (మనం ప్రతినిధి): ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు దళిత బంధు పథకాన్ని సిఎం కేసిఆర్ తీసుకుని వచ్చారని టిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్, బిజెపిలు మాదిగలను ఓటు బ్యాంకుగానే చూశాయని, రాజకీయాల కోసమే వాడుకొంటు అభివృద్ధిని, ఆర్థిక స్థితిగతులను మార్చేటువంటి చర్యలు తీసుకోవడం



లేదని మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వ హయంలో సిఎం కేసిఆర్ ఎస్సీ వర్గీకరణను సమర్థించారని, దళితవర్గాల అభివృద్ధికి రూ. లక్షలు వెచ్చిస్తున్నారని, జాతీయ పార్టీగా బిఆర్ఎస్‌ను ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా పెను మార్పులను తీసుకురావడంఖాయమన్నారు. బిఆర్ఎస్ పార్టీకి దళితులంతా అండగా నిలుస్తారని, కాంగ్రెస్, బిజెపిలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సూర్యాపేట లో మంత్రి జగదీష్‌రెడ్డిని లక్ష మేజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చింతబాబు, పల్లేటి లక్ష్మణ్, సాయి, నాగరాజు, పెంటయ్య, తదితరులు పాల్గోన్నారు.

### జై జగదీష్ అన్న అంటు గులాబి పెయింట్‌తో అభిమాని

సూర్యాపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భాగంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సోమవారం మండల పరిధిలోని కేసారం, కాసారబాద, తాళ్లఖమ్మంపహాడ్, రూప్లతండా, జాటోత్‌తండా, రామ్లతండా, ఇమాంపేట గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.....కాంగ్రెస్ పార్టీ పాలనలో మూడు కొట్లాటలు, ఆరు కేసులతో నాయకులు పోలీస్ స్టేషన్ పైరవీలు తప్పా అభివృద్ధిపై సోయే ఉండేదికాదన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో గ్రామంలో ఒకరికో, ఇద్దరికో పెన్షన్లు వస్తే, రానివారు తీసుకుంటున్న వారిక చావుకోసం ఎదురు చూసే దౌర్భాగ్యపు పరిస్థితులు ఉండేవన్నారు. 2014 తర్వాత ఒక్కో గ్రామంలో సుమారుగా 500 మందికి తగ్గకుండా పెన్షన్లు గ్రామాలలో వస్తున్నాయని పేర్కోన్నారు. మంత్రి ప్రచారంలో కేసారం గ్రామంలో జరిగిన రోడ్‌షోలో బిఆర్ఎస్ అభిమాని ఒంటినిండా గులాబి రంగు పూసుకుని జై తెలంగాణ అంటు నినాదించడం ప్రత్యేక ఆకర్షణగా నిలించింది.

## రేవంత్‌రెడ్డి సమక్షంలో హస్తం పార్టీలో చేరిన పలువురు నాయకులు



తిరుమలగిరి, నవంబర్ 20, (మనం న్యూస్): మండలానికి చెందిన పలువురు నాయకులు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో సోమవారం హైదారాబాద్‌లోని ఆయన నివాసంలో కలుసుకుని ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, హస్తం పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గండమల్ల వినోద్, జంపాల రాజేష్, వీరమల్లుయాదవ్, రంగసాయి, సోమశేఖర్, సతీష్, భూషణ్, రాంబాబు, శ్రీను, సంపత్, నరేష్, వీరేందర్, రఘు, సైదులు, గౌతమ్, మహేష్‌లతో పాటు వంద మంది పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## ఎమ్మార్‌పిఎస్ మద్దతు కాంగ్రెస్ అభ్యర్థికే



తిరుమలగిరి, నవంబర్ 20, (మనం న్యూస్): నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన కాంగ్రెస్‌పార్టీకి చెందిన మందుల సామేల్‌కే ఎమ్మార్‌పిఎస్ మద్దతు పలుకుతుందని ఆ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్‌నాయకులు కందుకూరి సోమన్న తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని బాలాజి ఫంక్షన్‌హాలులో నియోజకవర్గ స్థాయి ఆ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మాదిగ సామాజిక వర్గానికి చెందని మందుల సామేల్‌కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం ఎంతో సంతోషమని, అలాంటి పార్టీ గెలుపుకు కృషి చేస్తామని మందుల సామేల్ విజయం కోసం పూర్తిస్థాయిలో ఎమ్మార్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు క్రీయాశీలకంగా పని చేస్తారని అన్నారు. నిరంతరం అందుబాటులో ఉండే నాయకులు మందుల సామేల్‌కు ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పాల్వాయి బాలయ్య, విహెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీ, నాయకులు సైదులు, సునీల్, శ్రీను, గంగరాజు, పరుషరాములు, రాంబాబు, ప్రశాంత్ శ్రీరాములు, చిరంజీవి, చంద్రయ్య, రాములు, మహేష్,రవి, సోమయ్య, గణేష్, అంబేద్కర్, సుదీర్, దాసు తదితరులు పాల్గోన్నారు.

## గతంలో పాలించిన పాలకులు అభివృద్ధిని పక్కనపెట్టారు



సూర్యాపేట టౌన్ నవంబర్ 20 (మనం న్యూస్): గతంలో పాలించిన నాయకులు అభివృద్ధిని పక్కన పెట్టారని, వార్డులలో ఘర్షణలకే ప్రాధాన్యమిచ్చారని, మౌళిక వసతులను మర్చిపోయారని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి సునీత ఆరోపించారు. సోమవారం పట్టణంలోని 22, 36వార్డులలో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... సద్దల చెరువును మిని ట్యాంక్ బండ్‌గా మార్చి, పుల్లారెడ్డి చెరువు ట్యాంక్‌బండ్‌గా మారడంతో రాజీవ్ నగర్‌కు మంచి రోజులు వచ్చాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం సిసి రోడ్లు, డ్రైన్, పార్కుల వంటి మౌళిక వసతులు కల్పనతో పట్టణంలోని వార్డులన్ని ఆహ్లాదంగా ఉన్నాయని పేర్కోన్నారు. మూడవసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మూడో ట్యాంక్‌బండ్‌గా నల్లచెరువును తీర్చిదిద్దుతారన్నారు. ప్రజాసేవకే అంకితం చేసిన మంత్రిని మరోసారి గెలిపించాలని కోరారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో శివారాధన

- వైభవంగా కార్తీక సోమవారం పూజలు
- అన్న పూజ అలంకరణలో దేవదేవుడు



భువనగిరి, నవంబర్ 20, (మనం న్యూస్): శివకేశవులకు అత్యంత ప్రీతికరమైనది కార్తీక మాసం. తెలుగు మాసాలలో విశిష్టమైన కార్తీక మాసం కైలాస నిలయుడైన పరమశివునికి ప్రీతిపాత్రం. ఆధ్యాత్మికపరంగా ఆరోగ్యప్రదమైన ఈ మాసం ఉపవాసాలు, నోములు, వ్రతాలకు ఉత్తమమైనదిగా చెప్పవచ్చును. కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించుకొని భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో మహా శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు అన్నపూజ అలంకరణ ఆలయ చైర్మన్ కాలేరు లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాశివ లింగాన్ని దర్శించుకుని అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల శివనామస్మరతో ఆలయం మారు మోగింది. తెల్లవారుజాము నుండే ఆలయంలో భక్తులు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. అన్న పూజ అలంకరణలో దేవదేవుడు భక్తులకు దర్శనమిచ్చాడు. అన్నం, పూలు, పండ్లు దీపాలతో అలంకరించిన ఆ మహా శివలింగాన్ని దర్శించుకోవడం వేయి జన్మల పుణ్యఫలంగా భావించవచ్చు. అనంతరం స్వామివారికి ప్రసాదం నివేదించి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఎంతో ప్రాచీన పురాతనమైన చరిత్ర గల పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో కార్తీకమాసం మొదటి రోజు నుండి చివరి రోజు వరకు సాయంత్రం 6 గంటలకు భక్తులు తీసుకువచ్చిన నూనెను దీపం కుందిలో పోసి ఓం.. నమశ్శివాయ, ఓం.. నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర అని మేళ తాళాలు, డమరుక వాయిద్యంతో ఈశ్వరుని ధ్యానిస్తూ ఆకాశదీపం వెలిగించడం జరుగుతుంది.

# అగ్రవర్ణాల ఆధిపత్యంలో కాంగ్రెస్ పార్టీ



సూర్యాపేట టౌన్, నవంబర్ 20, (మనం న్యూస్): రాష్ట్రంలో త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దళితులకు అన్యాయం చేసిందని ఆ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు అనుములపురి రవిబాబు ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... పార్టీని నమ్ముకుని 40 ఏండ్లుగా యువజన, ఎస్సీ సెల్, రాష్ట్ర కార్యవర్గంలో సభ్యుడిగా పని చేశానని అన్నారు. కాంగ్రెస్‌లో అగ్రకులాలకు చెందిన నాయకుల అధిపత్యం నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీని విమర్శించి, ఇతర పార్టీలలో చేరి పోటిచేసిన రాజగోపాల్ రెడ్డికి రాత్రికి రాత్రే హస్తం పార్టీలోకి తీసుకుని, మరునాడే ఎమ్మెల్యే టికెట్‌ను కేటాయించడం ఏమిటా అని ప్రశ్నించారు. తుంగతుర్తి నియోజకవర్గానికి నాతో పాటు దళిత బిడ్డలైన ప్రితం, గుడిపాటి నర్సయ్యలు పోడ్డామని, కానీ తమ సీనియార్టీని పరిగణలోకి తీసుకోకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొంతమంది దొరల ఆధిపత్యాలతో తమకు టికెట్‌ను ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీకి సంబంధంలేని మందుల సామేల్‌కు టికెట్ ఇవ్వడం జరిగిందని దీనికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ఉత్తమ్‌కూమార్ రెడ్డిలే కారణమని విమర్శహస్త్రం గుప్పించారు. ఏనాడు ఎస్సీ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలను ఒక టర్మ్ తప్ప మరోసారి టికెట్‌లను కేటాయించకుండా గత 50 ఏండ్లుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సీనియర్ దళితనాయకులను అణగదొక్కుతున్న పరిస్థితే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాలుగా రాహుల్ గాంధీ, ఇందిరగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియగాంధీ, కుటుంబ త్యాగాలకు ఆకర్షితులమై 40 ఏండ్లుగా పార్టీని వీడకుండా పని చేశానని అన్నారు. ఇటివల టిడిపి నుండి వచ్చిన రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షుడుగా పగ్గాలు చేపట్టి దళిత నాయకులను రాష్ట్ర స్థాయిలో అణగదొక్కాలని ప్రయత్నిస్తున్నాడని పేర్కోన్నారు. రేవంత్ టిపిసిసి పదవిని, తెలంగాణ పటేల్ కమిటీగా మార్చారన్నారు. త్వరలో తన భవిష్యత్ కార్యాచరణను మిడీయా ముఖంగా ప్రకటిస్తానని చెప్పారు. ఇప్పటికైన కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత సోదరులకు న్యాయం చేసే విధంగా పార్టీ పగ్గాలను అందించాలని డిమాండ్ చేశారు.

# వ్యక్తిగత కారణాల వల్లే దాడి



సూర్యాపేట, నవంబర్ 20, (మనం ప్రతనిధి): ఆదివారం ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో బిఎస్పీ ప్రచారంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్, అనుచరులపై జరిగిన దాడి ఆ గ్రామానికి చెందిన తిరుమల రెడ్డి వ్యక్తిగత కారణాలతోటి దాడి చేశాడని, ఆ దాడికి కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధంలేదని ఆ పార్టీ నాయకులు పేర్కోన్నారు. సోమవారం జిల్లా కేంద్ర ంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలను బిఆర్ఎస్ పార్టీ పాల్పడుతుందని, ఆ పార్టీ నాయకులకు మతి భ్రమించే ఇలాంటి తప్పుడు ప్రచాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని, లేదంటే రాబోయే ఎన్నికల్లో ఓటుతో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చకిలం రాజేశ్వర్‌రావు, పెద్దిరెడ్డిరాజా, తదితరులు పాల్గోన్నారు.

## సమగ్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- 30న జరగనున్న ఎన్నికలలో కారు గుర్తు ఓటేసి గెలిపించాలి
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



మేళ్ళచెర్వు, నవంబర్ 20, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎర్రగట్టు తండా, వెంకటరామపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడేమ లక్ష్యంగా తాను గెలిచిన నాలుగున్నర పాలనకాలంలో నియోజకవర్గాన్ని రూ. 4వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో వస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, రైతుబంధు, రైతుభీమా వంటి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో ఏ గ్రామం, తండా వెళ్ళిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పార్టీలో చేరికలు.... నేరేడుచర్ల మండలం మేడారం గ్రామానికి చెందిన దొంగరి సంధ్యా, సత్యవతిలు వారి అనుచరులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ప్రైవేట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మద్దతు ప్రకటించి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రైవేట్ ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మళ్లి కేసిఆర్ రావాలి.. మునుగోడు మరింత అభివృద్ధి చెందాలి



సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 20, (మనం న్యూస్): మళ్లి కేసిఆర్ రావాలి..మునుగోడు మరింత అభివృద్ధి చెందాలని మునుగోడు నియోజక వర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ, కొడలు స్రవంతి, కూతురు రమ్యలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల గౌరవాన్ని పెంచే విధంగా కేసిఆర్ ప్రభుత్వం విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలు మహిళల కోసం ప్రవేశపెట్టారని తెలిపారు. కేసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుపేద మహిళలకు గౌరవ భృతి కింద రూ.3 వేల రూపాయాలు అందజేస్తారన్నారు. మహిళలకు 400లకే గ్యాస్ సిలిండర్ వస్తుందన్నారు. ఆసరా పించన్లు ఐదువేల రూపాయాలు అవుతుందన్నారు. కళ్యాణలక్ష్మి లాంటి బృహత్తరమైన కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన సంవత్సర కాలంలోనే మునుగోడు నియోజక వర్గాన్ని మరెంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రతి ఇంటి ముందు సిసి రోడ్లు, డ్రైనేజిలు, వేయించారన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నిత్యం ప్రజల మధ్య వుంటు ప్రజల సమస్యలను తెలుసుకుంటు సమస్యలను పరిష్కరించే విధంగా వుంటారన్నారు. ఈ నెల 30 నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని బారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేడ్పిటీసి వీరమల్ల బానుమతి, పిఎసిఎస్ జక్కిడి జంగారెడ్డిలతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## నాపై హత్యాయత్నం చేయించింది మంత్రి జగదీష్‌రెడ్డినే : వట్టె



సూర్యాపేట, నవంబర్ 20, (మనం ప్రతినిధి): ఆదివారం రాత్రి పార్టీ ప్రచారంలో భాగంగా ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో తనతోపాటు, అనుచరులపై గొడ్డలి, కత్తులతో దాడికి యత్నించిన దుండగులు మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అనుచరులేనని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ఆరోపించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్సపొందుతు మిడీయాతో దాడికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... బహుజనులను రాజ్యాధికారాన్ని దక్కుతుందనే భయంతోనే తనను అంతమొందించాలని మంత్రి చూశాడని పేర్కోన్నారు. తనపై విచక్షణరహితంగా దాడికి పాల్పడిన వ్యక్తులు జగదీష్‌రెడ్డికి బందువులేనని, ఇదంతా పక్కా ప్రణాళికతోనే దాడికి దిగారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు నిక్షపక్షపాతంగా ధర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం గాయాల పాలై చికిత్స పొందుతున్న వట్టె జానయ్యను పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పరామర్శించారు.

## బిఆర్ఎస్‌ను ఎదుర్కోలేకే కాంగ్రెస్, బిఎస్పీల అసత్య ప్రచారం : బిఆర్ఎస్



సూర్యాపేట, నవంబర్ 20, (మనం ప్రతినిధి): ఆదివారం ఆత్మకూర్‌ఎస్ మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో బిఎస్పీ అభ్యర్థిపై జరిగిన దాడికి బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధంలేదని, కావాలనే మంత్రి గెలుపును అడ్డుకునేందుకే కుటిల రాజకీయాలకు బిఎస్పీ, కాంగ్రెస్‌లు తెరలేపాయని బిఆర్ఎస్ పార్టీ వర్గాలు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్‌పై దాడికి యత్నించిన వ్యక్తులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారేనని దీనికి సంబంధించిన ఆధారాలు తమవద్ద ఉన్నాయని అన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలతో మంత్రిని బదనం చేస్తే ప్రజలే రాబోయే రోజుల్లో తగిని బుద్ధి చెబుతారని తెలిపారు. దీనిపై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నిజనిజాలను రాబట్టి నిందితులను చట్టప్రకారంగా శిక్షించాలని పేర్కోన్నారు.

## ఎమ్మెల్యే గాదరి సతీమణి ఇంటింటి ప్రచారం



తిరుమలగిరి నవంబర్ 20 మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్‌ను గెలిపించాలని కోరుతు సోమవారం ఆయన సతీమణి గాదరి కమల స్థానిక 15 వ వార్డులో ఇంటింటి ప్రచారా న్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గత తొమ్మిది న్నర సంవత్సరాలుగా తుంగతుర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృ ద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. ప్రతి గడపలో మహిళ లకు బొట్టుపెడుతూ బిఆర్ఎస్ మ్యానిఫేస్టో వివరాలను వెల్లడించారు. ఆమె వెంట మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, కౌన్సిలర్‌లు ప్రియలత, సరిత, శ్రీలత, తదితరులు ఉన్నారు.

## అమ్మాపురంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



తొర్రూరు, నవంబర్ 20, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో సర్పంచ్ కడెం యాకయ్య, ఎంపీటీసీ డోనుక ఉప్పలయ్య, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ...ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు భీమా, రైతుబంధు పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశ పెట్టలేదని గుర్తు చేశారు. కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాలు పేదింటి ఆడబిడ్డల పెళ్ళిలకు అండగా నిలిచాయని, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఇచ్చే పెన్షన్లను పెంచిన కేసీఆర్ కు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గద్దల శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ కొత్తూరు బ్రహ్మయ్య, యూత్ అధ్యక్షుడు గుంటుక వెంకటేష్, నాయకులు తీగల సంజీవరెడ్డి, యాసారపు వెంకటేశ్వర్లు, గూడెల్లి ఎల్లయ్య, పాక యాకయ్య, మార్క శ్రీనివాస్, పాక యాకయ్య, మెరుగు భాస్కర్, గట్టు నవీన్ కుమార్, డోనుక యాకస్వామి, రాంబాబు, కొత్తూరు రాజు, మల్లెపూల సైదులు, బొమ్మెర భాష తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యా నాయక్‌తోనే గ్రామాల సమగ్రాభివృద్ధి



మరిపెడ, నవంబర్ 20, (మనం న్యూస్): గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌తో సాధ్యమని ఊల్లెపల్లి సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని ఊల్లెపల్లి గ్రామంలోని రామాలయ మందిరంలో రెడ్యా నాయక్ గెలుపును కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే రేషన్ కార్డులు ఉన్నవారికి సన్న బియ్యం,రైతుబంధు రూ.16 వేలు, ఐదు లక్షల బీమా సౌకర్యం ఆసరా పింఛన్ రూ. 5016లు దివ్యాంగులకు రూ. 6016లు వంటి తదితర పథకాలు అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సుభిక్ష పాలనకు ఓటర్లు సంఘీభావం ప్రకటించాలని అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండి వారి కష్టసుఖాల్లో తోడుంటున్న రెడ్యానాయక్ తోనే ప్రగతి సాధ్యమవుతుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో రెడ్యా నాయక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండా సునీత వీరన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు మోర చిన్న వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు చల్లమల్ల శ్రీనివాస్ రెడ్డి, మోర పెద్ద వెంకన్న, రాసమల్ల సత్యనారాయణ, ఉల్లెందుల రామచంద్రు, మల్సూర్, రాసమల్ల వెంకన్న, రాజాబాబు, మన్నెం శ్రీను, శంకర్, మోర రమేష్, సుంకిరెడ్డి వెంకన్న, వీరన్న, ఉప్పలయ్య, వెంకటమల్లు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై ఎమ్మెల్సీ తాత మధు, భద్రాచలం నాయకుల

- అవమానకర వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- భద్రాచల శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య



భద్రాచలం, నవంబర్ 20, (మనం న్యూస్): సమాజంలో జరిగే మంచి చెడులను,రాజకీయ, ఆర్థిక విషయాలను ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా, సమాజ శ్రేయస్సు కోసం, వారి కలం, గళంతో నిత్యం వార్త కథనాల ద్వారా ప్రజలకు తెలియజేసే పత్రికా ప్రతినిధులను పై, ఎమ్మెల్సీ తాతా మధు, భద్రాచల బిఆర్ఎస్ నాయకులు అధికార మదంతో అవమానకరంగా వారితో వ్యవహరించటాన్ని భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంఎల్ఏ, కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య తెలిపారు. భద్రాచలం పత్రికా ప్రతినిధుల గురించి ఎమ్మెల్సీ తాతా మధుకి ఏమి తెలుసునని ప్రశ్నించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో, భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు అనే నినాదంతో ఉద్యమం చేసి, ఆమరణ దిగ్నిలు సైతం చేసి, ఈరోజు భద్రాచల ప్రాంతం తెలంగాణలో ఉండటానికి కారణమైన నిజమైన పోరాటయదులు భద్రాచలం పత్రిక ప్రతినిధులు అని అన్నారు. భద్రాచలం గురించి వారు పోరాడుతూ, భద్రాచల ప్రజలలో చైతన్యం తెచ్చి, ఉద్యమ జ్వాలను రగల్చకపోతే, ఈరోజు పోలవరం ముంపులో భద్రాచలం జల సమాధి అయ్యుండేదన్నారు. భద్రాద్రి గడ్డకే ఊపిరి పోసిన పత్రికా ప్రతినిధులను అవమానించడం, భద్రాచలం నియోజకవర్గ ప్రజలను అవమానించినట్టేనన్నారు. భద్రాచలం ప్రాంతానికి మంచి చేయడానికి నిత్యం శ్రమించే పత్రికా ప్రతినిధులను అవమానించటానికి ఎమ్మెల్సీ తాత మధుకి ఏ అధికారం ఉందని ప్రశ్నించారు. ఖమ్మం వాసికి భద్రాచలం పత్రిక ప్రతినిధులపై పెత్తనం ఏంటి, తెలంగాణ ఉద్యమ సమయంలో అసలు భారతదేశంలో ఉన్నాడా అని ప్రశ్నించారు. ఇకనైనా పత్రికా ప్రతినిధులపై మీ వ్యవహార శైలిని మార్చుకోవాలని, బేషరత్‌గా వారికి క్షమాపణ కోరాలని ఎంఎల్ఏ డిమాండ్ చేశారు.

# దేశానికి కేరళ మోడల్ ప్రజా పరిపాలన కావాలి

- ఆ నలుగురు తెలంగాణను పాలిస్తున్నారు
- భద్రాచలంకు తీవ్ర అన్యాయం చేసింది బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లే
- సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్, కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్

భద్రాచలం, నవంబరు 20, (మనం న్యూస్): విద్య, వైద్యం, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా పరిపాలన అందిస్తున్న కేరళ మోడల్ దేశానికి ఆదర్శమని, దేశానికి కేరళ మోడల్ పాలన కావాలని సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు కేరళ లెఫ్ట్ గవర్నమెంట్ చైర్మన్ విజయ్ రాఘవన్, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ పేర్కొన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు కావాలని, అసమర్థులు అవకాశవాదులను ఓడించి భద్రాచలం నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించాలని కోరారు. తెలంగాణను ఆ నలుగురు (కెసిఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావు) పాలిస్తున్నారని విమర్శించారు. భద్రాచలం కు తీవ్ర అన్యాయం చేసిన బిఆర్ఎస్ కి ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. ఐదు గ్రామపంచాయతీలు తెచ్చే దమ్ము బిఆర్ఎస్‌కు ఉందా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాచలం కు ఎందుకు రావటం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. కేటీఆర్ భద్రాచలం పర్యటన అహంభావపూరితంగా ఉందని, భద్రాచలం ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తావన కూడా చేయకపోవడం దారుణమని అన్నారు. పోలవరం ముంపు, 5 పంచాయితీలు సమస్య ప్రస్తావనే లేదని అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో బిఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తారు అని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఏం చేశాడని? ఏ కోలమానంతో ఓట్లు అడుగుతారు అన్నారు. పోడుభూమి, ఉపాధి, తునికాకు బోనస్ పై వీరయ్య ఏనాడైనా మాట్లాడాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ ఇద్దరు అభ్యర్థులు స్పాన్సర్ క్యాండిడేట్లేనని అన్నారు. భద్రాచలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. అత్యంత సౌకర్యవంతమైన, ప్రశాంతమైన ప్రాంతం భద్రాచలం అని, అందుకు సిపిఎం అనేక త్యాగాలు చేసిందని అన్నారు. భద్రాచలం అభివృద్ధి కావాలంటే పోరాడేవారు కావాలని, కామ్రేడ్ కారం పుల్లయ్య గెలిస్తే భద్రాచలం ఔన్నత్యాన్ని కాపాడతామని, ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతామని, గిరిజనేతర ప్రజల హక్కులను కాపాడతామని అన్నారు. సిపిఎం గిరిజన, గిరిజనేతర ప్రజల ఐక్యతను ముందుకు తీసుకుపోతుందని అన్నారు. రాష్ట్రంలో సిపిఎం గెలిచే మొదటి సీటు భద్రాచలం మని అన్నారు.

### నియోజకవర్గంలో సిపిఎం కేంద్ర నాయకుల పర్యటనః మచ్చా




సిపిఎం భద్రాచలం నియోజకవర్గం అభ్యర్థి కారం పుల్లయ్య విజయం కోరుతూ నవంబర్ 25 న త్రిపుర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ వాజేడు మండలం, భద్రాచలం పట్టణం లలో పర్యటించనున్నారని సిపిఎం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. నవంబర్ 27 న సిపిఎం సభ్యులు మాజీ రాజ్యసభ సభ్యురాలు కామ్రేడ్ బృందా కారత్, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్ చర్ల దుమ్ముగూడెం మండలాలలో ప్రచారం చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎం. రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి. వెంకట రెడ్డి, బండారు శరత్ బాబు, పి. సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు అమలు

- వైరా కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్
- ఏన్కూరులో ఎన్నికల ప్రచారం
- కార్యకర్తలతో.. భారీ ర్యాలీ



ఏన్కూరు, నవంబర్ 20, (మనం న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఆ పార్టీ వైరా అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ ఉద్ఘాటించారు. సోమవారం ఏన్కూరు మండలంలోని గార్లఒడ్డు, నూకలంపాడు, జన్నారం, ఎస్టి కాలనీ, ఏన్కూరు, భగవాన్ నాయక్ తండా, అక్కినాపురం తండా, హిమాంనగర్, రేపల్లెవాడ, మేడేపల్లి, నాచారం, గంగుల నాచారం, భద్రుతండా, రాజులపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గార్లఒడ్డు శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రచారం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. అవినీతి బిఆర్ఎస్ పార్టీని అంతమొందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్ గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. ప్రతి మహిళకు నెలకు రూ. 2500, రూ.500కే గ్యాస్ సిలిండర్, 24 గంటల ఉచిత విద్యుత్, రూ.2 లక్షల రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా నాయకులు తాళ్లూరి అప్పారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు నాయక్, రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ మేడ ధర్మారావు, సిపిఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, నాయకులు వేముల కృష్ణ ప్రసాద్, స్వర్ణ ప్రహ్లాదరావు, చందమామ నరసింహారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమల శివకుమార్, వక్కంతుల నాగార్జున, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌కే సాధ్యం

- కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు
- గుండాలలో భారీ బైక్ ర్యాలీ



గుండాల, నవంబర్ 20, (మనం న్యూస్): పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గుండాల మండలంలో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. గుండాల మండలంలోని శెట్టిపల్లి, గోరకల మడుగు, చెంబునిగూడెం, వెన్నెల బైలు, గలబ, గుండాల మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ప్రచార నిర్వహించి ప్రజలను ఓటు వేయవలసిందిగా కోరారు. గుండాల మండల కేంద్రంలోని పురవీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు .గుండాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్వంత స్థలం కలిగి ఉన్న పేదలకు సొంత ఇల్లు కట్టించేందుకు 5 లక్షల రూపాయల మంజూరు చేస్తుందన్నారు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు ప్రతినెల 2500 చెల్లిస్తుందని ,ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇంట్లో చదువుకునే ఆడపిల్లలకు ఎలక్ట్రికల్ సూటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని, రైతులకు కౌలు రైతులకు ప్రతి ఏటా ఎకరాకు 15000 పెట్టుబడి సాయం, వ్యవసాయంపై ఆధారపడి వరి పంట పండించే రైతులకు మద్దతు ధర అదనంగా మరో 500 బోనస్ కింద కలిపి చెల్లిస్తుంది అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తుందని అన్నారు. గుండాల మండలంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి మాత్రమేనని రేగా కాంతారావు ఎమ్మెల్యేగా ఉండి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ఎమ్మెల్యేగా ,ప్రభుత్వ విప్‌గా, పార్టీ అధ్యక్షుడిగా మూడు పదవుల్లో ఉండి కూడా రేగ కాంతారావు అభివృద్ధి చేసింది శూన్యమని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో సొంత డబ్బా కొట్టుకుంటున్నాడని, ప్రజలు త్వరలో రేగా కాంతారావుకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నవంబర్ 30న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం నాయకులు బట్టు గాంధీ, గుండాల మండల అధ్యక్షులు కోడెం ముత్యమాచారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య ,ఈసం పాపారావు ఎంపీటీసీ కల్తీ కృష్ణారావు, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, ఎస్కే ఖదీర్ తెలుగుదేశం పార్టీ పినపాక నియోజకవర్గం సమన్వయకర్త ఇల్లందుల నరసింహులు, టీజేఏసీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్, సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ రమేష్, షాహేద్, రాజేష్, చంద్రశేఖర్, ఇస్రా రు, వెంకటేశ్వర్లు, చంటి, మోహన్, ఈసం రాజబాబు, మోకాళ్ళ శంకర్, పూనెం సమ్మయ్య, రవి వర్మ, మోల్కం మధు, మల్లయ్య టిడిపి, సీపీఐ, టీజేఏసీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు



పినపాక, నవంబర్ 20, (మనం న్యూస్): కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందాయని, అభివృద్ధిని చూసి ఓటేయాలని తెలంగాణ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం పినపాక మండల పరిధిలోనిగోవిందాపురం, తోగ్గుడెం, గోపాల్ రావు పేట, పినపాక, గడ్డంపల్లి, నారాయణపురం, బోటి గూడెం, బందగిరి నగరం, మడతన కుంట, సీతంపేట, ఉప్పాక, పెంటన్నగూడెం, బొమ్మరాసు పల్లి, ఏడుళ్ల బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి, పాత రెడ్డిపాలెం గ్రామాలలో పర్యటించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిరపాక నియోజకవర్గం సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా దళిత బంధు పైలట్ ప్రాజెక్టుగా స్వీకరించి ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళిత బంధు అందజేస్తామని తెలియజేశారు. బీసీ వర్గాలకు సైతం బీసీ బంధు ప్రవేశపెట్టిన ఘనత కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పుట్టిన దగ్గర నుండి చివరి దశ వరకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి అందించిన ఘనత, రైతులను గుర్తించి ఉచిత కరెంట్, రైతుబంధు, పంటకు మద్దతు ధర బిఆర్ఎస్ ప్రభుత్వమే ప్రకటించిందన్నారు. మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీ ని నమ్మవద్దని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.కేసీఆర్ ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బొలిశెట్టి నరసింహారావు, భవాని శంకర్, కొండేరు రాము, కొండేరు నాగభూషణం, రాయల సత్యనారాయణ, బాబు, బత్తుల వెంకటరెడ్డి, ఐరన్ షాప్ వెంకటేశ్వర రెడ్డి, అత్యధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులు, నాయకులు సోషల్ మీడియా సభ్యులు క్లాసిక్ గోగు రామకృష్ణ, సందీప్, పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



మరిపెడ, నవంబర్ 20, (మనం న్యూస్): నేడు మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభనకు ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నందున సుమారు లక్ష మంది హాజరై సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడి నవీన్ రావుతో కలిసి ముఖ్యమంత్రి సభ పనుల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ! డోర్నకల్ నియోజకవర్గం నుండి సుమారు లక్ష మందికి తగ్గకుండా నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకొని, తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పరిశీలనలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి మాణిక్యం, జడ్పిటిసి తేజావత్ శారద రవీందర్, మాజీ ఎంపీపీ వెంకన్న, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో పదికి పది సీట్లు గెలుస్తాం

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు ప్రజల ఆశీర్వాదం
- మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి



ఖమ్మం, నవంబర్ 20, (మనం బ్యూరో): ఎన్ని అడ్డంకులు వచ్చినా ఖమ్మంలో 10 కి 10 సీట్లు గెలుస్తామని మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు ప్రజలు ఆశీర్వదిస్తున్నారని అన్నారు. ఖమ్మంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో రేణుకాచౌదరి మాట్లాడారు. కష్టపడి యువకులు చదువుకుని పరీక్షలు రాస్తే పదే పదే లీకులు చేస్తూ ఉద్యోగం ఇవ్వలేని దుస్థితిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందన్నారు. బిఆర్ఎస్ చేసే అప్రజాస్వామిక చర్యలు, అవినీతి వల్ల ప్రజలు కాంగ్రెస్ వైపు నిలబడుతున్నారని అన్నారు. మళ్లీ చరిత్ర పునరావృత్తమవుతోందన్నారు. అన్ని వర్గాలు ముస్లీం, క్రిస్టియన్, హిందూ, ఇతర కులాల వారు కులాలకు ,మతాలకు అతీతంగా కాంగ్రెస్ వైపు వస్తున్నారని అన్నారు. తాను కేంద్ర మంత్రిగా వున్నప్పుడే జిల్లా అభివృద్ధికి కృషి చేశానని, కేంద్ర విద్యాలయాలు, పర్యాటక రంగం, రైల్వే స్టేషన్ జిల్లాలో అభివృద్ధి చేసిన ఘనత కూడా నాదేనని అన్నారు. రైతులకు ఇంకా రైతు బందు రాలేదన్నారు. గిట్టుబాటు ధర అడిగినందుకు బిఆర్ఎస్ పాలకులు రైతులకు బేడీలు వేశారని విమర్శించారు. కాంగ్రెస్‌లో సంభాని, యడవల్లి కృష్ణ కొంత ఇబ్బంది పడింది వాస్తవమేనని, అధిష్టాన నిర్ణయాలకు కట్టుబడి ఉండాల్సిందేనన్నారు. త్వరలో వారు కూడా మళ్లీ కాంగ్రెస్ లోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రాలో చంద్రబాబు అరెస్ట్ విధానాన్ని తాము ఖండించామన్నారు. కొత్తగూడెంలో సిపిఐ తరుపున ప్రచారం చేస్తానన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ దీపక్ చౌదరి, జిల్లా నాయకులు యర్రేని రామారావు, నల్లమల వెంకటేశ్వరరావు, చోటేబాబా పాల్గొన్నారు.

# ఏపీకి రానున్న ఆస్ట్రేలియా టీమ్

• వరల్డ్ కప్ గెలిచిన తరువాత తొలిసారిగా..!!



అహ్మదాబాద్: ఐసీసీ ప్రపంచ కప్ 2023 తుది పోరులో మరోసారి భారత జట్టుకు పరాభవం తప్పలేదు. గుజరాత్లోని ప్రతిష్ఠాత్మక నరేంద్రమోదీ స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్లో ఘన విజయం సాధించింది ఆస్ట్రేలియా. ఆరోసారి వరల్డ్ కప్ విజేతగా ఆవిర్భవించింది. తొలుత ఫీల్డింగ్ ఎంచుకున్న ఆసీస్.. బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న టీమిండియాను 240 పరుగులకే కట్టడి చేసింది. అనంతరం ఈ లక్ష్యాన్ని నాలుగు వికెట్లను కోల్పోయి ఛేదించింది. 43 ఓవర్లల్లో 241 పరుగులతో విజయదుందుభి మోగించింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ సెంచరీతో కదం తొక్కాడు. మిడిలార్డర్ బ్యాటర్ మార్నస్ లాంబుషెన్ 58 పరుగులతో నాటౌట్గా నిలిచాడు. ఈ వరల్ కప్లో ఒక్కసారి కూడా భారత్ ఓడిపోకపోవడానికి ప్రధాన కారణం బౌలర్లే. ప్రతి మ్యాచ్లోనూ పోటీ పడి వికెట్లు నేల కూల్చుతూ వచ్చిన బౌలర్లు ఫైనల్లో చేతులెత్తేశారు. నాలుగు వికెట్లే తీయగలిగారు. జస్ప్రీత్ బుమ్రా-2, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్ ఒక్కో వికెట్ తీసుకున్నారు. వరల్ కప్ తరువాత భారత్- ఆస్ట్రేలియా మధ్య టీ20 సిరీస్ ఆరంభమౌతుంది. అయిదు మ్యాచ్ల సిరీస్ ఇది. వరల్ కప్ టోర్నమెంట్ను ఆరంభం కావడానికి ముందు ఆస్ట్రేలియాతో మూడు వన్డే ఇంటర్నేషనల్స్ను ఆడింది టీమిండియా. 2-1 తేడాతో ఆ సిరీస్ను గెలిచిన విషయం తెలిసిందే. దీనికి కొనసాగింపుగా టీ20 సిరీస్ మొదలవుతుంది. ఈ నెల 23వ తేదీన ఈ టీ20 సిరీస్ షురూ అవుతుంది. విశాఖపట్నం స్టేడియం దీనికి వేదిక. మొత్తం అయిదు మ్యాచ్ల సిరీస్ ఇది. 23, 26, 28, డిసెంబర్ 1, 3వ తేదీల్లో ఇవి షెడ్యూల్ అయ్యాయి. విశాఖతో పాటు తిరువనంతపురం, గువాహటి, నాగ్పూర్, బెంగళూరుల్లో ఈ మ్యాచ్లు షెడ్యూల్ జరుగుతాయి. ఈ టీ20 సిరీస్లో భారత్తో తలపడే జట్టును క్రికెట్ ఆస్ట్రేలియా ఇదివరకే ప్రకటించింది. మొత్తం 15 మంది సభ్యులు ఉండే టీమ్ ఇది. వికెట్ కీపర్ బ్యాటర్ మాథ్యూ వేడ్.. దీనికి సారథ్యాన్ని వహిస్తాడు. టీ20 స్పెషలిస్టు పేరుంది వేడ్కు. అందుకే కీలకమైన ఈ సిరీస్ కోసం అతనికి జట్టు పగ్గాలను అప్పగించింది. ఇందులో- మాథ్యూ వేడ్ (కెప్టెన్) జేసన్ బెహ్రెన్డార్ఫ్, సీన్ అబాట్, టిమ్ డేవిడ్, నాథన్ ఎల్లిస్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), స్పెన్సర్ జాన్సన్, గ్లెన్ మ్యాక్స్వెల్, తన్వీర్ సంఘా, మాట్ షార్ట్, స్టీవ్ స్మిత్, మార్కస్ స్టొయినిస్, డేవిడ్ వార్నర్, ఆడమ్ జంపాకు చోటు కల్పించింది. కాగా- ఈ సిరీస్ ఆడబోయే భారత జట్టును బీసీసీఐ ఇంకా ప్రకటించలేదు.

## భారత్ ఓడిందని.. మ్యాక్స్వెల్ భార్యపై ట్రోలింగ్.. సూటిగా బదులిచ్చిన విని!

వన్డే వరల్డ్ కప్ మరోసారి టీమిండియా చేజారింది. స్వదేశంలో జరిగిన వరల్ కప్లో టీమిండియానే ట్రోఫీ ముద్దాడుతుందని అంతా అనుకున్నారు. కానీ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్లో భారత్ తడబడింది. బ్యాటింగ్ విభాగం తడబాటుతో బౌలర్లపై ఒత్తిడి పెరిగింది. చివరకు కంగారూల చేతిలో ఓడి వరల్ కప్ చేజార్చుకుంది. ఈ క్రమంలో ఆసీస్కు అభినందనలు తెలిపినందుకు ఆసీస్ స్టార్ గ్లెన్ మ్యాక్స్వెల్ భార్య విని రామన్ను నెటిజన్లు టార్గెట్ చేశారు. 'భారతీయురాలు అయ్యిండీ.. ఆసీస్ గెలిస్తే కంగ్రాట్స్ చెప్తావా?' అంటూ మండిపడ్డారు. ఇలా తనపై విపరీతంగా ట్రోలింగ్ చేయడంపై విని స్పందించింది. 'ఎంతోమంది చాలా దారుణమైన మెసేజ్లు పంపుతున్నారు. ఇలా చెప్పాల్సి వచ్చినందుకు ఆశ్చర్యం వేస్తోంది. నేను భారతీయురాలినే అయినా కూడా.. నేను పుట్టి పెరిగిన దేశాన్ని సపోర్ట్ చేయడం అంత తప్పా? అంతకన్నా ముఖ్యంగా నా భర్త, నా బిడ్డకు తండ్రి ఆడుతున్న జట్టుకు మద్దతు ఇవ్వడానికి అసలు ఆలోచించాలా?' అని ఆమె ప్రశ్నించింది. 'ఇప్పటికైనా ఇలా మెసేజ్లు పంపుతున్న వారంతా ఒక చిల్ పిల్ తీసుకొని.. ఈ కోపాన్ని ఏదైనా మరో ప్రపంచ సమస్య మీదకు మళ్లిస్తే చాలా బాగుంటుంది' అని ఆమె తన ఇన్స్టాగ్రాంలో పోస్టు పెట్టింది. ఇప్పుడు ఇది నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

## నేరుగా డ్రెస్సింగ్ రూమ్కి వెళ్లిన ప్రధాని మోదీ




అహ్మదాబాద్: ఐసీసీ ప్రపంచ కప్ 2023 తుది పోరులో మరోసారి భారత జట్టుకు పరాభవం తప్పలేదు. గుజరాత్లోని ప్రతిష్ఠాత్మక నరేంద్రమోదీ స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్లో ఘన విజయం సాధించింది ఆస్ట్రేలియా ఆరోసారి వరల్ కప్ విజేతగా ఆవిర్భవించింది. తొలుత ఫీల్డింగ్ ఎంచుకున్న ఆసీస్.. బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న టీమిండియాను 240 పరుగులకే కట్టడి చేసింది. అనంతరం ఈ లక్ష్యాన్ని నాలుగు వికెట్లను కోల్పోయి ఛేదించింది. 43 ఓవర్లల్లో 241 పరుగులతో విజయదుందుభి మోగించింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ సెంచరీతో కదం తొక్కాడు. మిడిలార్డర్ బ్యాటర్ మార్నస్ లాంబుషెన్ 58 పరుగులతో నాటౌట్గా నిలిచాడు. ఈ వరల్ కప్లో ఒక్కసారి కూడా భారత్ ఓడిపోకపోవడానికి ప్రధాన కారణం బౌలర్లే. ప్రతి మ్యాచ్లోనూ పోటీ పడి వికెట్లు నేల కూల్చుతూ వచ్చిన బౌలర్లు ఫైనల్లో చేతులెత్తేశారు. నాలుగు వికెట్లే తీయగలిగారు. జస్ప్రీత్ బుమ్రా-2, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్ ఒక్కో వికెట్ తీసుకున్నారు. ఈ మ్యాచ్కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ఉప ప్రధానమంత్రి రిచర్డ్ మార్లెస్ చీఫ్ గెస్ట్గా హాజరైన విషయం తెలిసిందే. ఛాంపియన్ ఆస్ట్రేలియాకు వారిద్దరూ కలిసి కప్పు ప్రదానం చేశారు. మోదీ, రిచర్డ్ చేతుల మీదుగా ఆసీస్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ట్రోఫీని అందుకున్నాడు. పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్ కార్యక్రమం ముగిసిన అనంతరం ప్రధాని మోదీ నేరుగా టీమిండియా డ్రెస్సింగ్ రూమ్కు వెళ్లారు. రవీంద్ర జడేజా ఆయనకు స్వాగతం పలికారు. ప్లేయర్లు, సపోర్టింగ్ స్టాఫ్ను పరిచయం చేశారు. ఫైనల్లో ఓడిపోయినందుకు మోదీ వారికి ఓదార్చారు. గెలుపోటములను సమంగా తీసుకోవాలని సూచించారు. రవీంద్ర జడేజా భార్య రివాబా.. బీజేపీ శాసన సభ్యురాలు. గుజరాత్లోని జామ్నగర్ నార్త్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

## భారత్ అలా చేసుంటే గెలిచేది.. ఎప్పుడూ ఇలాగే తడబడుతోంది: షోయబ్ అక్తర్



వన్డే వరల్డ్ కప్ మరోసారి టీమిండియా చేజారింది. స్వదేశంలో జరిగిన వరల్డ్ కప్లో టీమిండియానే ట్రోఫీ ముద్దాడుతుందని అంతా అనుకున్నారు. కానీ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్లో భారత్ తడబడింది. టాస్ ఓడి బ్యాటింగ్కు వచ్చిన భారత జట్టుకు అనుకున్న ఆరంభం దక్కలేదు. శుభ్మన్ గిల్ (4) ఫెయిలయ్యాడు. అయితే రోహిత్ శర్మ (47), విరాట్ కోహ్లీ (54) ఇన్నింగ్స్ నిలబెట్టారు. అయితే అనవసర షాట్కు ప్రయత్నించిన రోహిత్ కూడా ఆ వెంటనే పెవిలియన్ చేరాడు. శ్రేయాస్ అయ్యర్ (4) కూడా విఫలమయ్యాడు. ఇలాంటి సమయంలో కోహ్లీ, కేఎల్ రాహుల్ (66) ఇన్నింగ్స్ను ముందుకు నడిపించారు. ఇక కోహ్లీ అవుటైన తర్వాత భారత బ్యాటింగ్ తేలిపోయింది. జడేజా (9), సూర్యకుమార్ యాదవ్ (18) ఏమాత్రం ప్రభావం చూపలేదు. దీంతో భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్య ఛేదనలో ఆసీస్ను భారత పేసర్లు కొంత కట్టడి చేశారు. డేవిడ్ వార్నర్ (7), మిచెల్ మార్ష్ (15), స్టీవ్ స్మిత్ (4)ను త్వరగానే పెవిలియన్ చేర్చారు. కానీ ట్రావిస్ హెడ్ (137), మార్నస్ లబుషేన్ (58 నాటౌట్) మరో వికెట్ పడకుండా ఇన్నింగ్స్ ముందుకు తీసుకెళ్లారు. అదే సమయంలో మంచు ప్రభావం కూడా పెరగడంతో భారత బౌలర్లు తడబడ్డారు. దీంతో ఆసీస్ జట్టు కేవలం 43 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్లో భారత్ ఓడిపోవడంపై పాకిస్తాన్ మాజీ లెజెండ్ షోయబ్ అక్తర్ స్పందించాడు. భారత జట్టు మెరుగైన పిచ్ రెడీ చేసుకోవాల్సిందని అన్నాడు. 'భారత జట్టు అదృష్టంతో ఫైనల్ చేరలేదు. అద్భుతంగా ఆడుతూ ఫైనల్ చేరుకున్నారు. కానీ ఫైనల్ కోసం ఉపయోగించిన పిచ్ మాత్రం నన్ను పూర్తిగా నిరాశ పరిచింది. భారత్ ఈ మ్యాచ్ కోసం మెరుగైన పిచ్ రెడీ చేయాల్సింది' అని అక్తర్ చెప్పాడు. 'అలాగే బ్యాటింగ్లో కూడా టీమిండియా చాలా మెత్తబడిపోయి ఆడింది. అలా కాకుండా ఎప్పట్లా ఎటాకింగ్ ఆట ఆడాల్సింది. పిచ్ నుంచి మరికొంత పేస్, బౌన్స్ లభిస్తే.. అసలు టాస్ పెద్దగా ప్రభావమే చూపించేది కాదు. దురదృష్టం ఏంటంటే.. భారత్ ఎప్పుడూ ఇలాంటి పెద్ద మ్యాచుల్లో తడబడుతుంది.' అని అక్తర్ పేర్కొన్నాడు.

మనం సినిమా

manamcinema

## ఆ నటుడితో ఇక జీవితంలో నటించేది లేదు



ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన గురించి అసహ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు త్రిష తనతో లియో సినిమాలో నటించిన నటుడు మన్సూర్ అలీ ఖాన్పై విరుచుకుపడింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో మన్సూర్ అలీఖాన్ మాట్లాడుతూ తనకు ఈ సినిమాలో రేప్ సీన్ రాలేదని బాధపడ్డానని అన్నాడు. తన ఇటీవలి చిత్రాలలో తనకు రేప్ సన్నివేశాలు ఇవ్వడం లేదని ఆయన బాధపడ్డాడు. ''త్రిషతో కలిసి నటిస్తున్నానని విన్నప్పుడు సినిమాలో బెడ్రూమ్ సీన్ ఉంటుందని అనుకున్నా.. నా మునుపటి సినిమాల్లో ఇతర నటీమణులతో చేసినట్టుగానే ఆమెను కూడా బెడ్రూమ్కి తీసుకెళ్లవచ్చని అనుకున్నా అని ఆయన చెప్పుకొచ్చాడు. చాలా సినిమాల్లో రేప్ సన్నివేశాలు చేశా, అవేమీ నాకు కొత్త కాదు కానీ ఈ కుర్రాళ్ళు కాశ్మీర్ షెడ్యూల్ సమయంలో సెట్స్లో కూడా త్రిషను నాకు చూపించలేదని ఆయన చెప్పుకొచ్చాడు. త్రిష ఇప్పుడు నటుడిపై ఘాటుగా స్పందించింది. ఆయన చేసిన వ్యాఖ్యలు అసహ్యం కలిగించాయని చాలా బాధగా ఉందని పేర్కొంది. నటి తన సోషల్ మీడియాలో మిస్టర్ మన్సూర్ అలీ ఖాన్ నా గురించి నీచంగా మరియు అసహ్యంగా మాట్లాడిన ఇటీవలి వీడియో నా దృష్టికి వచ్చింది. నేను దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను, ఇది సెక్సిస్ట్, అగౌరవం, స్త్రీ ద్వేషం కనిపిస్తున్నాయి. అతను కోరుకుంటూనే ఉంటాడు, కానీ అతని లాంటి దారుణమైన వ్యక్తితో స్క్రీన్ స్పేసును పంచుకోనందుకు నేను కృతజ్ఞురాలిని, నా మిగిలిన సినిమా కెరీర్లో కూడా అతనితో నటించకుండా చూసుకుంటాను. అతనిలాంటి వ్యక్తులు మానవాళికి చెడ్డ పేరు తెస్తారని అంటూ ఆమె పేర్కొంది.

## కత్తి తీసుకొని భూమికను చంపేయాలనుకున్నాను





శ్రీరామ్.. ఇప్పుడంటే ఈ హీరో.. ఒక నటుడిగా, విలన్గా కనిపిస్తున్నాడేమో కానీ, ఒకప్పుడు శ్రీరామ్ అమ్మాయిలు మెచ్చిన కలల రాకుమారుడు. ఒకరికి ఒకరు సినిమాతో తెలుగుతెరకు పరిచయమై .. మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్నాడు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో శ్రీరామ్ సినిమాకు సంబంధించిన విషయాలతో పాటు పలు ఆసక్తికరమైన విషయాలను కూడా పంచుకున్నాడు. మొదట్లో నాకు చాలా మంచి అవకాశాలు వచ్చాయి. రవితేజ నటించిన అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి చిత్రానికి ముందు గా నన్నే సంప్రదించారు. కానీ, అదే సమయంలో నేను ఒకరికి ఒకరు సినిమా ఒప్పుకున్నాను. అంతేకాకుండా అప్పుడు నా ఆరోగ్యం బాలేక ఫైట్స్ చేయలేని పరిస్థితి. అందుకే ఆ సినిమాను వదిలేసుకున్నాను. ఇక షూటింగ్ సమయంలో భూమిక చాలా గొడవలు అయ్యాయి. సాంగ్ సగంలో ఉన్నప్పుడు ఆమె సెట్ నుంచి పారిపోయింది. ఆ తరువాత ఎయిర్ పోర్ట్ లో కనిపిస్తే.. షూటింగ్ ఎలా జరిగింది అని నవ్వుతూ అడిగింది. ఆ సమయంలో భూమికను చంపేయా లనుకున్నాను.. కత్తి తీసుకొని అప్పుడే పొడిచేయాలనుకున్నాను. అప్పటి నుంచి ఇప్పటివరకు మేము మాట్లాడుకున్నదే లేదు. ఈ మధ్యనే ఎక్కడో కలిస్తే మాట్లాడింది. అప్పటి సంఘటన తలుచుకొని నవ్వుకున్నాం కానీ, ఆరోజు మాత్రం ఎంతో కోపం వచ్చింది అని చెప్పుకొచ్చాడు.

## సరిపోదా శనివారం అంటోన్న ప్రియాంకా మోహన్..




హీరో నాని ప్రస్తుతం 'హాయ్ నాన్న' ప్రమోషన్స్లో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ మూవీ విడుదల కాకముందే 'సరిపోదా శనివారం' సినిమాను కూడా లైన్లో పెట్టేశాడు. నాని 31గా వస్తున్న ఈ చిత్రానికి వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. 'అంటే సుందరానికి' తర్వాత నాని, వివేక్ ఆత్రేయ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రంలో ప్రియాంక ఆరుళ్ మోహన్ హీరోయిన్గా నటిస్తోంది. సోమవారం ఈ భామ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ లుక్ ఒకటి షేర్ చేసింది చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్టైన్మెంట్. బర్త్ డే విషెస్ తెలియజేస్తూ విడుదల చేసిన లుక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కోలీవుడ్ స్టార్ యాక్టర్ ఎస్జే సూర్య ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడు. గ్యాంగ్ లీడర్ తర్వాత నాని-ప్రియాంకా మోహన్ కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. యూనిక్ యాక్షన్ ఎంటర్టైనర్గా రాబోతున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అంది స్తున్నారు. డీవీవీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లో పవన్ కల్యాణ్ టైటిల్ రోల్లో నటిస్తోన్న ఓజీలో కూడా హీరోయిన్గా నటిస్తోంది ప్రియాంకా మోహన్. ఆర్ఆర్ఆర్ తర్వాత డివివి దానయ్య కాంపౌండ్ నుంచి వస్తున్న ఈ రెండు సినిమాలపై అంచనాలు ఉన్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.